



# ఎవరా కబ్జాకోరు....?

. వార్త కథనంపై జిల్లాలో విస్తృత చర్చ

. కబ్జాకోరుకు అధికారపార్టీ సీటు కేటాయింపు ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకత



వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 05, ఫిబ్రవరి 2026 16 పేజీలు




# మేడారంలో ఘనంగా తిరుగువారం పండుగ

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త

కోట్లాదిమంది భక్తుల కొంగుబంగారంగా... దక్షిణాది కుంభమేళాగా పేరుగాంచిన మేడారం మహా జాతర తిరుగువారం సందర్భంగా సుమారుగా 5 లక్షల మందికి పైగా భక్తులు వన దేవతల సన్నిధిలో మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, శానిటేషన్, రవాణా విషయంలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని మంత్రి సీతక్క తెలిపారు. జనవరి 28 నుండి 31 వరకు అత్యంత వైభవంగా జరిగిన మేడారం మహా జాతరకు సుమారు రెండు కోట్ల మందికి పైగా భక్తులు వచ్చారని, మరో వారం రోజులపాటు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు.మేడారం జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారని అన్నారు.కానీ కొందరు దద్దమ్మలు కావాలని జాతరను తప్పుదోవపట్టించాలని కావాలని పెయిడ్ ఆర్టిస్టులను పెట్టి చిల్లర వేషాలు వేశారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారుమేడారం జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని కానీ జంపన్న వాగులో ఒకరు అనుకోకుండా నీటిలో మునిగి చనిపోవడం జరిగిందని




# మూగజీవాల మృత్యువుపై.. ఫిర్యాదుకు యేడాది

సంవత్సరం కాలంలో ఒక్క అడుగుపడని ధర్యాప్తు..

గత యేడాదిగా కొన సాగిస్తున్న ధర్యాప్తు..

పోలీసులకు అందాబాటులో ఉన్న టెక్నాలజి ఏమైనట్టు..

గంటలో చేదిస్తామని చెప్పే డిపార్ట్మెంట్ యేడాదిగా ఏం చేస్తున్నట్టు..

నాలుగు వందల మూగజీవాల మరణం అంత చులకనా..

ఎవరిని కాపడడానికి ఎవరిని శిక్షించడానికి ఈ కాలయాపన..

వరంగల్ క్రైం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

చిన్నచిన్న దొంగ తనాలు మిస్సింగ్ కేసులు చిటికలో ట్రేస్ చేసిన సందర్భాలు పోలీస్ ఖాతలో ఉన్నాయి. పెద్ద పెద్ద రాబరీ మర్డర్ మిస్టేరీలు చేదించిన సందర్భాలు పోలీస్ శాఖ రికార్డులో






# మున్సిపాలిటీ ఎన్నికల్లో హస్తం హవా చాటేనా..?

హస్తం నేతలే బీఆర్ఎస్ కోవార్టులై అధికార పార్టీ పతనానికి కారణమవుతారా..?

ఏటూరునాగారం ఓటమి వారికి హెచ్చరిక కాదా...?

మంత్రి సీతక్క ప్రచారం చేసినా కాంగ్రెస్‌కు దక్కని విజయం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త

ములుగు మున్సిపాలిటీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార కాంగ్రెస్ పార్టీలో గెలుపు ఆశల పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏటూరునాగారం గ్రామపంచాయతీ ఎన్నికలలో మితిమీరిన ఆత్మవిశ్వాసంతో

## మూగజీవాల మృత్యువుపై పిర్యాదుకు యేడాది..

### మొదటి పేజీ తరువాయి..

ఉన్నాయి. అధికార వత్తిళ్లకు, ఇతరత్ర కారణాలకు ఏళ్ళకొద్ది మరుగున పడిన కేసులు సైతం పోలీస్ శాఖ చరిత్రలో దర్శనం ఇస్తుంటాయి. అలాంటి కోవాకు చెందిన కేసు వరంగల్ డివిజన్ పరిధిలో కొనసాగుతుంది. సుమారు ఏడాది క్రితం నాలుగు వందల మూగ జీవల అకాల మరణానికి కారణాలు కనుక్కొనే విషయంలో కాలయాపన జరుగుతుంది. భాధితులు ఫిర్యాదు చేసి సంవత్సర కాలం గడిచినా ఒక్క అడుగు పడని వైనం కనిపిస్తుంది. మూగ జీవాల మరణంపై చిన్న చూపా మరే ఇతర శక్తులు అడ్డుకుంటున్నాయా అర్ధం కానీ పరిస్థితులు నెలకొన్నాయి. కారణం ఏదైనా మూగ జీవాల మరణ రహస్యం చేదించడంలో వరంగల్ డివిజన్ పోలీసులు విఫలం అయ్యారానే ఆపవాదు మాత్రం మూట కట్టుకుంటున్నారు.

**యేడాదిగా..**

ఖిలా వరంగల్ కోట పరిధిలో సుమారు 400 జీవాలతో ఉన్న మేకల ఫామ్ ఉన్నట్టుండి ఒక రాత్రి ఆహుతికి గుర్రైంది. ఒకేసారి నాలుగు వందల మూగ జీవాలు మృత్యు వాత పడడం గతేడాది నగరంలో చర్చ నీయాంసంగా మారింది. ఎవరితో గొడవ లేదు ఎవరితో వైరం లేదు అయినా అనుకోకుండా ఒకరోజు జీవనోపాధి ఇస్తున్న మేకల ఫామ్ దగ్ధం కావడంతో ఆ కుటుంబ రోడ్డును పడింది. జరిగిన సంఘటనకు సంబంధించి ఫోటోలు వీడియోలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఏడాది కావస్తుంది. ఇప్పటికీ ఆహుతికి గుర్రైన మేకల ఫామ్ కు సంబంధించి ఎలాంటి చిన్న క్లూ కూడా పోలీసులు చేదించక పోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. తమ కుటుంబానికి న్యాయం చేయడంలో పోలీసు శాఖ నిరక్ష్యం వహిస్తుందని భాధిత కుటుంబం ఆరోపిస్తుంది. తమ మేకల ఫామ్ దహనానికి కారకులైన నిందితులను శిక్షించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని పోలీసు ఉన్నత అధికారులను వేడుకుంటున్నారు. ఆహుతి ఎలా జరిగింది..మేకల ఫామ్ నిర్వహణకు కరెంటు లేదు చుట్టుపక్కల ఇల్లు లేవు నిప్పులు చెల రేగడానికి అవకాశం లేదు. ఎవరు శత్రువులు లేరు ఎవరితో వైరం లేదు అయినా జీవనాదారమైన మేకల ఫామ్ కాలి బూడిద అయ్యింది. ఎవరో కావాలని నిప్పు అంటిస్తే తప్పా కాలి పోదని సిసి కెమెరాలు, ఆధారంగా పోలీసులు ఎందుకు ప్రయత్నిస్త లేరో తమకు అర్థం కావడం లేదని భాదిత కుటుంబం కన్నీరు పర్యంతం అవుతున్నారు. కావాలనే జరిగిన ఘటనగా ఊరు మొత్తం కోడై కూస్తుంటే ఎవరిపైన అనుమానం ఉందా అని అడుగుతున్నారే తప్ప ధర్యాప్తు చేస్తలేరని వాపోతున్నారు.

**ధర్యాప్తు ఏది..**

ఎక్కడైనా దొంగతనాలు జరిగినా మర్డర్ జరిగినా ఇలాంటి సంఘటన ఫిర్యాదు తీసుకున్న పోలీసులు తక్షణ దర్యాప్తు చేపట్టి పోలీసులకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వాడి ఓనెల అటో ఇటో కేసులను పరిష్కారం చేస్తారు. అలాంటిది కరెంటు కనెక్షన్ లేని మేకల ఫామ్ దగ్ధం కావడం పక్క ప్రణాళిక అనే పోలీసులకు అర్థమైందా అర్థం కానట్లు నటిస్తున్నారా అనేది ప్రశ్నార్ధకంగా మారింది. జరిగిన సంఘటనపై విచారణ చేసి నిందితులను పట్టుకోవడం వదిలేసి ఎవరిపైన అనుమానం ఉన్నదో చెప్పు లేకుంటే కేసులు క్లోజ్ చేస్తా అనడం పోలీసుల విజ్ఞత ఏంటో అర్థం అవుతుంది. ఐఏఎస్ ఐపీఎస్ అధికారి విచారణ చేపట్టినా అధికారుల నుండి బాధితులకు అవే ప్రశ్నలు రావడం హాస్యాస్పదంగా తయారైంది. సుమారు ఏడాదికి బాధితుల నుండి కొత్తగా ఫిర్యాదు ఇవ్వమనడం అర్థం కాని ప్రశ్నగా మారింది. ఈ ఘటన వెనుక అదృశ్య శక్తులు ఉన్నాయన్నది స్థానికంగా నగరానికి తెలిసినా పోలీసులకు తెలియక పోవడం విడ్డూరంగా ఉంది. 400 మూగజీవాల మరణం మిస్టరీని చేదిస్తారా సరైన సమాచారం లేదని వదిలేస్తారా అనది వేచి ఉండాల్సిందే.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో హస్తం హావా చాటేనా..?

### మొదటి పేజీ తరువాయి..

అధికార పార్టీ నేతలు ముందుకు వెళితే వచ్చిన ఫలితమే ఓటమి. ఆ పార్టీ నేతలలో కొందరి అసమర్థత, నిరక్ష్యం, రాజకీయంగా అమ్ముడుపోయిన వ్యక్తిత్వాలే అప్పుడు ప్రధాన చర్చగా మారాయి. మున్సిపల్ బరిలో కాంగ్రెస్ నిజంగా గెలుపు దిశగా అడుగులు వేస్తుందా...? లేక అధికారంలో ఉన్నప్పటికీ లోపలే బీఆర్ఎస్ తో చేతులు కలిపే నేతలే కాంగ్రెస్ పతనానికి కారణమవుతారా...? అన్న ప్రశ్నలు ఇటు జిల్లా రాజకీయ వర్గాల్లో, కాంగ్రెస్ పార్టీ అభిమానుల్లో హాట్ టాపిక్గా మారాయి.

**మంత్రి సీతక ప్రచారం చేసిన చేయి జారిన ఏటూరునాగారం...**

దీనికి తాజా ఉదాహరణగా ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలు నిలుస్తున్నాయి. జిల్లాకి గుండెకాయ లాంటి ఏటూరు నాగారం గ్రామపంచాయతీలో మంత్రి సీతక్క స్వయంగా విస్తృత ప్రచారం నిర్వహించి,అభివృద్ధి హామీల వర్షం కురిపించినా.. ఫలితం మాత్రం కాంగ్రెస్‌కు పూర్తిగా వ్యతిరేకంగా వచ్చింది. మొత్తం 16 వార్డుల్లో అధికార కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు వార్డులతో సరిపెట్టుకోవాల్సి రావడం, కాంగ్రెస్ పార్టీ నేతల అసమర్థతకు అద్దం పట్టింది. మిగతా 14 వార్డులు బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం రాజకీయంగా పెద్ద చర్చగా మారింది. ఈ ఓటమి వెనుక కారణాలపై లోతుగా చూస్తే.. కాంగ్రెస్ పార్టీ లోపలి నిరక్ష్యం, సమన్వయ లోపం, ప్రజా సమస్యలపై పట్టింపు లేని నాయకత్వమే ప్రధాన కారణమని స్పష్టమవుతోంది. అంతేకాదు, మంత్రి సీతక్కకు అత్యంత సన్నిహితులమని చెప్పుకునే కొందరు నేతలు ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌కు అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలు అప్పట్లో పెద్ద దుమారం రేపాయి. రాజకీయంగా అమ్ముడుపోయిన వ్యక్తిత్వాలే కాంగ్రెస్‌ను నష్టపరిచాయన్న విమర్శలు ఇప్పటికీ వినిపిస్తున్నాయి.

**హస్తం నేతలు పబ్లిసిటీకి దగ్గర...ప్రజా సమస్యలకు దూరం..**

'మేమే కాంగ్రెస్‌కు నిజమైన సైనికులం' అని చెప్పుకునే నేతలు సైతం ఏటూరు నాగారం గ్రామపంచాయతీ ఎన్నికలలో ఓటరు నాడిని పట్టలేకపోయారని, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విశ్లేషకులు ఆ సందర్భంగా అభిప్రాయపడ్డారు. మరోవైపు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు (లక్ష్మణ్‌బాబు) రచించిన రాజకీయ వ్యూహాలకు ఎదురులేకుండా కాంగ్రెస్ నేతలు చేతులెత్తేసిన ఘటన స్థానిక కాంగ్రెస్ నేతలు చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచింది. ఇప్పుడీ పరిస్థితుల మధ్య ములుగు జిల్లాలో ఉన్న ఏకైక మున్సిపాలిటీ అయిన ములుగు మున్సిపాలిటీ ఎన్నికలు కాంగ్రెస్‌కు అగ్నిపరీక్షగా మారాయి. మంత్రి సీతక్క పర్యటనల సందర్భంగా అడుగు అడుగునా ఫ్లెక్స్‌లు, హడావుడి తప్ప.. ప్రజా సమస్యలపై నిరంతర దృష్టి లేదన్న ఆరోపణలు ప్రజల నుండిబలంగా వినిపిస్తున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన నాయకత్వం ఫోటో సెషన్లు, ప్రోటోకాల్ రాజకీయాలకే పరిమితమైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**కాంగ్రెస్ పార్టీ నేతలే బిఆర్ఎస్ కోవార్తులా..?**

ఈ క్రమంలో మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్ నేతలే బీఆర్ఎస్ కోవార్తులుగా మారి లోపల నుంచి పార్టీని దెబ్బతీసే వ్యూహాలకు అడుగులు వేస్తున్నారని వినికిడి..? కాంగ్రెస్ పార్టీ నేతలు బిఆర్ఎస్ కోవార్తులుగా మారితే ఏటూరునాగారం సీన్ రిపీట్ అవుతుందా...?లేక కాంగ్రెస్ నిజంగా గుణపాఠం నేర్చుకుని ప్రజల్లోకి వెళ్లి గెలుపు దిశగా అడుగులు వేస్తుందా..? అన్నది ఇప్పుడు ములుగు రాజకీయాల్లో అతిపెద్ద ప్రశ్నగా నిలిచింది. ఏటూరునాగారం ఇచ్చిన హెచ్చరికను కాంగ్రెస్ పట్టించుకోకపోతే.. ములుగు మున్సిపాలిటీ ఎన్నికల ఫలితం కూడా అధికార పార్టీకి మరో చేదు అనుభవంగా మారే అవకాశాన్ని కొట్టిపారేయలేమన్న అభిప్రాయం స్థానిక ప్రజలలో వ్యక్తమవుతోంది. ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా ఏటూరు నాగారం సీన్ రిపీట్ అయితే.. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ములుగు జిల్లా రాజకీయాల్లో గడ్డు కాలంగా మారే అవకాశం ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## ఎవరా కబ్జాకోరు....?

### మొదటి పేజీ తరువాయి..

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 4ః భూపాలపల్లి మునిసిపాలిటీలో చెరువు శిఖం భూముల కబ్జాచేసి ఫ్లాట్స్ చేసి అమ్ముకొని సొమ్ముచేసుకున్న అధికారపార్టీ మాజీ కౌన్సిలర్ అక్రమాలపై వార్త పత్రిక బుధవారం "గోరంట్ల బాధితులకు న్యాయం జరిగేనా" అనే శీర్షిక ప్రచురించిన వార్తపై ప్రజల్లో విస్తృత చర్చ నడుస్తోంది. శిఖం భూములు కబ్జాచేస్తున్న మాజీ కౌన్సిలర్ ఎవరనే చర్చ జిల్లా కేంద్రంలో నడుస్తోంది. మరోవైపు గోరంట్ల శిఖం భూములు కొనుగోలు చేసిన ప్రజలు పోరాటంకు సిద్దం అవుతున్నట్లు సమాచారం. ఈనెల 8వ తేదిన సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాకు మునిసిపాలిటీ ఎన్నికల ప్రచారంకు వస్తుండటంతో సీఎం పాల్గొనే సభలో గోరంట్ల బాధితులు నిరసన వ్యక్తం చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. గోరంట్ల శిఖంతో ఆగని మాజీ కౌన్సిలర్ భూపాలపల్లి పట్టణంలోని భాస్కర్‌గడ్డ వద్ద సర్వేనెం 255,256లోని బొబ్బగట్టు మాటు కాలువను కబ్జాచేసి వెంచర్ వేసినట్లు ఆరోపణలున్నాయి. దీంతో పాటు పట్టణం శివారులోని ఎర్రచెరువులో 15 గుంటల వరకు కబ్జాచేసినట్లు సమాచారం. చెరువులను చెరపడుతూ ఆక్రమిస్తున్న వ్యక్తికి అధికారపార్టీ టికెట్ కేటాయించడంపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. పాలకులు అక్రమార్కులను హక్కున చేర్చుకుంటుంటే ఓటు హక్కుతోనే సమాధానం చెప్పాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.

## ఘనంగా మేడారంలో తిరుగువారం పండగ

### మొదటి పేజీ తరువాయి..

అంతే తప్ప ఎలాంటి సంఘటనలు జరగలేదని మంత్రి సీతక్క అన్నారు.మేడారం మహా జాతరలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేని కొంతమంది కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి వారికి కొంచమైనా సిగ్గుండాలిని సీతక్క అన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### అందరూ సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

### మణుగూరు డీఎస్పీ రవీంద్రారెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి04

ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ రవీంద్రా రెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీకేఓసీ 2 వ సైబర్ జాగృక్త దివస్ సందర్భంగా సింగరేణి కార్మికులకు సైబర్ నేరాలు,మోసాల పట్ల అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడతూ సింగరేణిలో బెట్టింగులతో పాటు ఇటీవల సైబర్ క్రైమ్ లు ఎక్కువ కావడం వల్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ముఖ్యంగా వాట్సాప్ ల ద్వారా అధికంగా వచ్చే లింకులు ఓపెన్ చేయడం వల్ల అనేక విధాలుగా ఆర్థికంగా నష్టపోతు న్నారన్నారు. ఎటువంటి లింక్స్ వచ్చినా వాటిని ఓపెన్ చేయవద్దన్నారు. మీకు సంబంధం లేని వ్యక్తులు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయవద్దని కోరారు. పిల్లలకు ఫోన్లు ఇచ్చేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. గేమ్స్ ఆడేటప్పుడు వచ్చే లింకులు ఓపెన్ చేస్తే సైబర్ నేరగాళ్లు మన జేబులు ఖాళీ చేస్తారన్నారు.అత్యాశ వల్ల కూడా చాలామంది అనేకమంది చదువుకున్న వాళ్ళు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని ఎట్టి పరిస్థితుల్లో కూడా మీరు ఎక్కువ డబ్బులు ఆశ చూపించే గ్రూపులతో జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడితే వెంటనే 1930 కి ఫోన్ చేసి సైబర్ పోలీసులకు సమాచారం ఇస్తే వెంటనే సైబర్ పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు.డిజిటల్ అరెస్టు అనేది ఎక్కడా లేదని.ఎవరైనా ఫోన్ చేసి కేసులు అయ్యాయని వారెంట్ ఇష్యు అయ్యిందని చెప్పినా కూడా ఎవరూ భయపడకండ అన్నారు.డిజిటల్ అరెస్టు అంతా మోసమ న్నారు. తెలియని నంబర్స్ నుండి ఫోన్లు వస్తే వెంటనే డిలీట్ చేయాలని తెలిపారు.మనకు తెలిసిన వ్యక్తి నంబర్ నుండి వాట్సాప్ నుండి ఒక ఫోన్ వస్తుందన్నారు. అమౌంట్ కావాలని వచ్చే వాటిని కూడా నమ్మొద్దని డీఎస్పీ తెలిపారు.

పెట్టుబడులు పెట్టేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలని.. తెలియని వ్యక్తులు ఎవరైనా డబ్బులు ఇస్తాను, మా బంధువులకు,మిత్రులకు పంపమని చెబితే నమ్మవద్దన్నారు.ఈ రోజుల్లోతెలియని వ్యక్తులకు ఫోన్ చేసుకుని ఇస్తానని చెప్పినా కూడా నమ్మొద్దన్నారు.ఆన్లైన్లో పరిచయమయ్యే వారితో జాగ్రత్తగా ఉండాలని, అందరూ సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జీయం దుర్గ రాంచందర్, సీఐ పాటి నాగబాబు, ఎస్వోటూ ఎం శ్రీనివాసచారి, డిజిఎం (పర్సనల్) ఎస్.రమేష్, ఎస్సై శ్రావణ్ కుమార్, సెక్యూరిటీ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భారీ ఊరేగింపుతో "దేవతా నిషానులు" గుడికి రాక

### మారాయిగూడెం జాతరకు తరలివచ్చిన భక్తజనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త

దుమ్ముగూడెం మండలంలోని చత్తీస్గడ్ సరిహద్దునున్న మారాయిగూడెం గ్రామంలో గిరిజన ఇలవేల్పు దేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు బుధవారం భక్తులు తరలివచ్చారు ఈనెల మూడవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు మారాయిగూడెం గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది జాతర రెండవ రోజు గిరిజన సాంప్రదాయ నృత్యాలతో డప్పు వాయిద్యాలతో పూనకాలతో దేవత నిశానులను గుడికి తీసుకువచ్చారు రాత్రి 10 గంటలకు సారలమ్మ దేవత గుడికి వచ్చుట తదితర కార్యక్రమాలు వైభవంగా జరిగాయి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అనేకమంది భక్తులు మారాయిగూడెం గ్రామం వచ్చి శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పూజలు నిర్వహించారు ఇదిలా ఉండగా గురువారం తల్లి దేవత సమ్మక్క గుట్ట నుండి గుడికి వచ్చే కార్యక్రమం అంగరంగ వైభవంగా జరగనుంది జాతరకు వచ్చే భక్తులు సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేసింది దేవరబాలలుగా సోడి శాంతమ్మ మడకం అచ్చమ్మలు నిర్వహించ నున్నారు ఈ కార్యక్రమాల్లో జాతర కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

# గ్రామీణ క్రీడాకారులే సీఎం కప్ స్ఫూర్తి విజేతలు..

**మహముత్తారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**



మహముత్తారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా ముగిశాయి. క్రీడోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ కొండగొర్ల బాపు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లోనే క్రీడాకారులు మట్టిలో మాణిక్యంలాంటివారని అన్నారు. క్రీడోత్సవాల నిర్వహణ కమిటీ చైర్మన్, మండల అభివృద్ధి అధికారి నిశాంత్ మాట్లాడుతూ..ప్రతి ఒక్క విద్యార్థి శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఉండాలంటే చదువుతోపాటు క్రీడలు చాలా అత్యవసరమని, ఇటువంటి క్రీడలు సీఎం కప్ క్రీడోత్సవాల్లో భాగంగా మన వద్ద నిర్వహించి, గ్రామీణ ప్రాంతాల్లోనే క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసేందుకు చేసే ప్రయత్నమే సీఎం కప్ క్రీడోత్సవాలని పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల తహసిల్దార్ దండు శ్రీనివాస్, మండల విద్యాధికారి మండల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..రూరల్ టు గ్లోబల్ అని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికి తీసి సమాజానికి అందించే బాధ్యత సీఎం కప్ యొక్క ఉద్దేశం అని, ఇందుకు గాను ప్రతి ఒక్క క్రీడాకారులు వారి యొక్క స్ఫూర్తిని వారి యొక్క నైపుణ్యాన్ని చాటుకున్నారని అన్నారు. వాలీబాల్‌లో మీనాజీపేట క్లస్టర్ ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం మహాముత్తారం, కబడ్డీ బాలురు, ములుగుపల్లి క్లస్టర్ ప్రథమ, మహాముత్తారం ద్వితీయ స్థానం, కోకో బాలురు ప్రథమ స్థానం, ములుగుపల్లి క్లస్టర్, ద్వితీయ స్థానం మహాముత్తారం క్లస్టర్, బాలికల విభాగం కబడ్డీ ప్రథమ స్థానం, మహాముత్తారం క్లస్టర్, ద్వితీయ స్థానం ములుగుపల్లి, కోకో ప్రథమ స్థానం మహాముత్తారం క్లస్టర్, ద్వితీయ స్థానం ములుగుపల్లి, సాధించిన విజేతలకు మెమొంటోలో బహుమతులను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్, ఉప సర్పంచ్ పూజిత, పాఠశాల ఉపాధ్యాయులు హట్కర్ దేవ్ సింగ్, జాటోత్ రాంసింగ్, డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత తిరుపతి, ప్రభాకర్ రెడ్డి, జయ మధుకర్, హస్బెండ్ అజ్మీర రవీందర్, భూక్య రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శైలజ, తెలంగాణ సరస్వత సమితి వ్యవస్థాపకులు గడ్డం లక్ష్మయ్య, ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి, వెంకటేష్ జితేందర్ భారతి తిరుపతి భాస్కర్ మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రాద్ధ కర్మల భక్తులపై విరుచుకుపడ్డ కాంట్రాక్టర్..!

**-కాంట్రాక్టర్ బూతుల దండకంతో భక్తులకు తప్పని అవమానం**

**-కాళేశ్వరం విఐపి ఘాట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత..**

**-కాంట్రాక్టర్ తీరుపై సీనియర్ అసిస్టెంట్‌కు భక్తుల ఫిర్యాదు**

**మహదేవపూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో బుధవారం భక్తులకు చేదు అనుభవం ఎదురైంది. త్రివేణి సంగమ గోదావరి తీరాన పితృదేవతలకు శ్రాద్ధ కర్మలు నిర్వహించుకునేందుకు వచ్చిన భక్తుల పట్ల ఒక కాంట్రాక్టర్ అత్యంత నీచంగా ప్రవర్తించారు. విఐపి ఘాట్ వద్ద చోటు చేసుకున్న ఈ ఘటన స్థానికంగా మరియు భక్తుల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. దూర ప్రాంతాల నుండి తమ పితృదేవతలకు పిండ ప్రదానం మరియు శ్రాద్ధ కర్మలు నిర్వహించుకోవడానికి వచ్చిన భక్తులు విఐపి ఘాట్ వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో అక్కడి పనులను పర్యవేక్షిస్తున్న కాంట్రాక్టర్ భక్తులతో ఘర్షణకు దిగారు. సామాన్య భక్తులు అని కూడా చూడకుండా అత్యంత దారుణమైన పదజాలంతో, "బూతుల దండకం" అందుకుంటూ వారిని దూషించినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ ప్రవర్తనతో దిగ్భ్రాంతికి గురైన భక్తులు వెంటనే ఆలయ అధికారులను ఆశ్రయించారు. అక్కడ ఉన్న సీనియర్ అసిస్టెంట్‌కు సదరు కాంట్రాక్టర్ పై రాతపూర్వక ఫిర్యాదు అందజేశారు. పవిత్రమైన పుణ్యక్షేత్రంలో ఇలాంటి ఘటనలు జరగడం వల్ల ఆలయ ప్రతిష్ట దెబ్బతింటుందని, భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని వారు వాపోయారు. డబ్బులు చెల్లించి సేవలు పొందుతున్నా, భక్తులకు కనీస గౌరవం ఇవ్వకపోగా, బహిరంగంగా దుర్భాషలాడటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సదరు కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, భక్తులకు భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు.

# ఉపాధి పనుల్లో వేగం పెంచాలి..

**కాటారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**




గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బాలకృష్ణ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మేడిపల్లి, చిదినపల్లి, మరియు కాటారం గ్రామాల్లో కమ్యూనిటీ వాటర్ హార్వెస్టింగ్ పాండ్ (సామూహిక ఇంకుడు గుంతలు) పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రతి గ్రామంలో పని చేసే కూలీల సంఖ్యను 100 నుంచి 150 వరకు పెంచాలని ఆదేశాలు జారీ చేశారు. రాబోయే రెండు రోజుల్లో లేబర్ సంఖ్య పెరగాలని, నిరక్ష్యం వహించే ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడిన ఆయన, కొలతల ప్రకారం పని పూర్తి చేస్తే రోజుకు రూ.307 వేతనం వస్తుందని వివరించారు. ఎండ తీవ్రత దృష్ట్యా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని పని ప్రదేశాల్లో కూలీలకు తప్పనిసరిగా మంచినీరు, నీడ కోసం పందిళ్లు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం కాటారం మండలకేంద్రంలో కాటారం మరియు మల్హార్ రావు మండలాల ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన మరియు సమీక్షలో మంజుల దేవి, డిటీసీ నాగేందర్, ఏపిఓలు నేరడ వెంకన్న, హరీష్, ఈసీలు మంగీలాల్, శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు శైలజ, రవి, రవళి, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీనివాస్, స్వామి, రాజేశ్, రాజమణి, మేట్లు మరియు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల నూతన కమిటీ ఎన్నిక

**జనగామ టౌన్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని ధర్మకంచ జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన జనగామ జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ఎన్నికలు జిల్లా పరిషత్ పాఠశాలలో [illegible] అసోసియేట్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.





ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా హన్మంతాపూర్ ప్రధానోపాధ్యాయులు కీర్తి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్, కోశాధికారిగా నిమ్మ వాసుదేవరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎల్లంబట్ల విజయకుమార్, మొరే కనకయ్య, కార్యదర్శులుగా వెంకటేశ్వర్లు, హరిశంకర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టం చేసి డీవైఈఓ, ఎంఈఓ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీచేయాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర ఫౌండేషన్‌కు అప్పగించి ప్రధానోపాధ్యాయుల పై ఒత్తిడి తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.

## నేరాలు-దారుణాలు

# తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం

**తరిగొప్పుల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :**

తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా సామాజిక న్యాయంకోసం ప్రభుత్వ విధానాల గురించి తెలుపుతూ తహశీల్దార్ కార్యాలయ ము నందు ఎంఆర్‌ఓ మొగుళ్ళ మహిపాల్ రెడ్డి బుధవారం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఎంఆర్‌ఓ మాట్లాడుతూ అన్నివర్గాలకు సమాన, సముచిత న్యాయం కల్పించాలనే ఆశయంతో ప్రభుత్వం ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించిందని, బడుగు, బలహీన వర్గాలకు, మైనార్టీలకు, ప్రజలకు సమన్యాయం దక్కాలని, సామాజిక సాధికారత సాధించుటకై ప్రభుత్వ లక్ష్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామారావు, ఆర్ఐ ఆంధ్రయ, కార్యాలయ సిబ్బంది, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు త్రైత సిద్ధాంత భగవద్గీత అందచేత

**జనగామ కల్చరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమతి ఇందూ జ్ఞానవేదిక జనగామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథంను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి అందచేశారు. త్రైత సిద్ధాంత భగవద్గీత మూడు ఆత్మల విధానాన్ని తెలియచేస్తుందని, ప్రతీ ఒక్కరికి చదవాలని బొడ్రాయి వైపు హనుమాన్‌స్ట్రీట్ వీధిలో ఎమ్మెల్యేకు అందించినట్లు త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక కమిటీ అధ్యక్షుడు ఇమ్మడి శ్రీనాథ్‌శ్రేష్టి తెలిపారు. ఈకార్యక్రమంలో చకినాల వీరస్వామి, చకినాల సుభాషిణి, చకినాల భారతమ్మ, ఇమ్మడి రజిత, రాణి పాల్గొన్నారు.

# స్వామివారికి వెండి నాగపడుగల అందచేత

**చిల్పూర్, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :**



చిల్పూర్ లో అత్యంత ప్రసిద్ధి చెందిన బుగులు వెంకటేశ్వర దేవస్థానంకు బుధవారం మాజీ దేవస్థానం డైరెక్టర్ సంగోజు మోహనచారి-శంకరలక్ష్మీ దంపతులు బుగులు వేంకటేశ్వరస్వామికి రూ.50వేల విలువైన రెండు వెండినాగపడగలను వితరణ అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వారి ఇంటి ఇలవేల్పుగా కొలిచే బుగులు వేంకటేశ్వరస్వామి కోరిన కోరికలు నెరవేర్చే వేంకటేశ్వరస్వామికి తాము కోరిన కోరికలు నెరవేర్చినందున రెండు వెండి నాగపడిగలను అందచేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రవీంద్రశర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, వీరన్న, కృష్ణ, మహేష్, శేఖర్, రాజేష్, వంశీ పాల్గొన్నారు.

# సర్వాయిపేటలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం..

**పలిమెల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

సర్వాయిపేటపంచాయతీ పరిధిలో ప్రజలు త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టారు. ప్రజలకు నిరంతరంగా త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ నూతన మోటార్‌ను కొనుగోలు చేసింది. సర్పంచ్ లంగారి రాజు మాట్లాడుతూ.."గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని" తెలిపారు. ఈ కొత్త మోటార్‌తో నీటి సరఫరా మరింత మెరుగుపడి, ప్రజల సమస్యలు తీరిపోతాయన్నారు. గ్రామంలోని పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సర్పంచ్ లంగారి రాజు, పంచాయతీ కార్యదర్శి రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, పరిశుభ్రత పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం మరియు విద్యార్థుల సంక్షేమానికి గ్రామపంచాయతీ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు కూడా గ్రామపంచాయతీ తీసుకుంటున్న చర్యలకు సంతృప్తి వ్యక్తం చేశారు.

# సీఎం కప్‌కు కాళేశ్వరం క్లస్టర్ విద్యార్థుల ఎంపిక..

**మహదేవపూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడల్లో భాగంగా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం క్లస్టర్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. వాలీబాల్ క్రీడలో తమదైన శైలిలో రాణించిన ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అంచెలంచెలుగా ఎదిగి ముందుగా కాళేశ్వరం క్లస్టర్ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటిన రఘు ప్రసాద్, బొల్లె మహేష్, ఎర్రోళ్ల మహేష్ మండల స్థాయి పోటీలకు అర్హత సాధించారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన తుది ఎంపిక పోటీల్లో వీరు అత్యంత ప్రతిభ కనబరిచి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి సిఎం కప్ పోటీలకు ఎంపికయ్యారు. క్రీడల్లో రాణించి జిల్లా స్థాయికి ఎంపికవ్వడంపై కాళేశ్వరం క్లస్టర్ పాఠశాల ఉపాధ్యాయులు, క నాయకులు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# అనారోగ్యంతో నందిగామ సర్పంచ్ మృతి

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త :**



భూపాలపల్లి మండలంలోని నందిగామ సర్పంచ్ తైనేని షాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. గత కొద్దిరోజులుగా అనారోగ్యానికి గురైన ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం మరణించినట్లు కుటుంబ సభ్యులు గ్రామస్తుల ద్వారా తెలిసింది. కాగా గత ఏడాది డిసెంబర్ లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పరిణాల నుంచి ఆమె కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సర్పంచ్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# 108 సిబ్బంది నిర్వాకం..!

**-ఆక్సీజన్ సేవలు అందక వృద్ధురాలు మృతి...**

**-సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్న మృతురాలి బంధువులు**

**మహదేవపూర్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**



108 సిబ్బంది నిర్వాకంతో ఆక్సిజన్ సేవలు అందక వృద్ధురాలు మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్‌లో చోటుచేసుకుంది. సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్న మృతురాలి బంధువులు డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాలని, సంబంధిత అధికారులు, సిబ్బందిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అధికార, ప్రతిపక్ష నాయకులు పరస్పరం సభలు సమావేశాలు పెట్టి కించపరచే బదులు ప్రజల సమస్యలపై కొంతవరకైనా దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. మహదేవపూర్ మండలం కుదురుపల్లి గ్రామానికి చెందిన చల్ల మదినమ్మ (70) గత కొంతకాలంగా శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఆమె ఇంటి వద్దనే ఆక్సిజన్ సహాయంతో చికిత్స తీసుకుంటున్నారు. ఇటీవల ఆమెకు తీవ్ర అస్వస్థత ఏర్పడటంతో బంధువులు తక్షణమే చర్య తీసుకున్నారు. 108 అంబులెన్స్‌లో ఆక్సిజన్ లేకపోవడంతో భూపాలపల్లి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అయితే, అంబులెన్స్‌లో సరైన స్థాయిలో ఆక్సిజన్ అందకపోవడంతో వృద్ధురాలు మార్గమధ్యంలోనే మృతి చెందారు. సిబ్బంది నిర్వాకంతో ప్రాణాలు కోల్పోయినట్టు బంధువులు ఆరోపిస్తున్నారు. ఆటోలోనే మృతదేహం తీసుకెళ్లారు. ఆసుపత్రికి చేరే ముందే మధునమ్మ మరణించడంతో బంధువులు నిరాశకు గురయ్యారు. చివరకు ఆటోలోనే మృతదేహాన్ని కుదురుపల్లి గ్రామానికి తీసుకెళ్లారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. మృతురాలి బంధువులు 108 సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. "అంబులెన్స్‌లో ఆక్సిజన్ లేకపోతే ఎలా ప్రాణాలు కాపాడుతారని ప్రశ్నించారు. ఇలాంటి నిర్లక్ష్యం మరింతమంది ప్రాణాలకు ముబ్బు చేయకూడదని అన్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ విషయంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన సర్కారీ ఆరోగ్య సేవల్లో లోపాలను తెలియజేస్తోందన్నారు. అధికార ప్రతిపక్ష నాయకులు పొత్తీళ్లాటకు దూరం కావాలని, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు ఈ విషయంపై విచారణ చేపట్టి, నిర్లక్ష్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆదర్శ నేత.. అభివృద్ధి ప్రదాత: నరహరి వెంకట్ రెడ్డి ప్రస్థానం

**ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించే గుణం ఆయన స్వంతం**

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 04, ప్రభాత వార్త:**



నమ్ముకున్న వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ, కష్టాలను వారి దరిచేరకుండా, నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, నిబద్ధతకు మారుపేరుగా నరహరి వెంకట్ రెడ్డి పేరు ప్రఖ్యాతులను గడించాడు. మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన నరహరి సౌందర్య తిరుపతి రెడ్డి దంపతులకు 4వ సంతానంగా జూన్ 3, 1963లో జన్మించిన నరహరి వెంకట్ రెడ్డి 1980లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ,కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నాటి నుండి నేటి వరకు మండలంలో తిరుగులేని నాయకునిగా ఎదిగారు. సొసైటీ అధ్యక్షునిగా పనిచేసిన ఆయన తన మంచితనంతో 1998లో మొగుళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా పగ్గాలు చేపట్టారు. తన నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో వైభవాన్ని సంతరించుకుంది. తన హాయంలో మొట్లపల్లిలో జరిగిన ఎన్నికలలో నలుగురు సర్పంచులు, ఇద్దరు ఎంపీటీసీలను గెలిపించుకొని తన ప్రతిష్టతను మరింత పెంచుకున్నారు. 2019లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తన సతీమణి నరహరి పద్మను రంగంలోకి దింపి విజయాన్ని సాధించారు. అనంతరం 2025 లో జరిగిన ఎన్నికల్లో నరహరి వెంకట్ రెడ్డి బరిలోకి దిగి అధికార పార్టీ అభ్యర్థిపై ఓడించి,153 ఓట్ల మెజార్టీతో గెలిచారు. తన సతీమణి సర్పంచ్ గా ఉన్నప్పుడు ఆమెకు చేదోడు వాదోడుగా ఉంటూ,గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. ఈ సందర్భంగా 2023లో యస్ బి యం లో ఆదర్శవంతమైన గ్రామంగా మొట్లపల్లి రాష్ట్రానికి ఎంపిక అయ్యింది. గ్రామంలో ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేశారు. ప్రస్తుతం గ్రామంలో శివాలయ నిర్మాణంతో పాటు ప్రజలలో దైవభక్తిని పెంపొందించడం తన కర్తవ్యంగా ఎంచుకున్నారు. తన కుమారుడు రంజిత్ రెడ్డి సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా రాణిస్తుంటే,తన కుమార్తె సాత్విక హౌస్ వైఫ్ గా హైదరాబాదులో స్థిరపడింది. మృదు స్వభావిగా పేరు తెచ్చుకున్న నరహరి వెంకట్ రెడ్డి ఓపిక ఉన్నంతవరకు కాదు.తన ఊపిరి ఉన్నంతవరకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డితోనే నిత్యం తన ప్రయాణమంటున్నారు. నరహరి వెంకట్ రెడ్డిని మండలంలో అనేకమంది తనను ఆదర్శంగా తీసుకుంటూ రాజకీయ రంగంలో రాణిస్తున్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో క్రీడారంగానికి మహర్దశ

**-కాటారం ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య**

**-కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సహపరిచిన చైర్‌పర్సన్, ఎంఈఓ**

**కాటారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**



క్రీడలు శరీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలిగిస్తాయని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య తెలిపారు. బుధవారం మండలకేంద్రంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. గ్రామీణ యువతీ ,యువకులు పట్టుదలతో క్రీడలు సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు సాధించి దేశానికి పేరు, ప్రతిష్టలు తీసుకువస్తారని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తోందని, మంత్రి శ్రీధర్ బాబు కోట్లాది రూపాయలతో నూతన క్రీడా ప్రాంగణాలు నిర్మిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిణీ శ్రీదేవి, ఏఎంసీ చైర్‌పర్సన్ తిర్మల-సమ్మయ్య కబడ్డీ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. మండలంలోని సర్పంచ్‌లు సడవలి, రమేష్, పీడీలు, క్రీడాభిమానులు, క్రీడాకారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**-ఉత్సవ అడ్‌హాక్ కమిటీ పిలుపు**

**కాటారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**



ఈ నెల 19న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని గారెపల్లిలో ఘనంగా నిర్వహించే జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ అడ్‌హాక్ కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు బుధవారం గారెపల్లి అయ్యప్ప కల్యాణ మండపంలో జయంతి ఉత్సవాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ అడ్‌హాక్ కమిటీని ఎన్నుకున్నారు. అందరి సహకారంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. గ్రామాల్లో శివాజీ మహారాజ్ చరిత్రను వివరించే కార్యక్రమాలు,పాఠశాలల్లో చరిత్రపై వ్యాస రచన పోటీలు, ఈ నెల 19న జరిగే జయంతి ఉత్సవాలు, ర్యాలీలకు అన్ని గ్రామాల నుంచి యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని జయంతి ఉత్సవ కమిటీ వారు కోరారు.

# ఘనంగా మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్

**కాటారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల స్థాయిలో సీఎం కప్ కబడ్డీ, కోకో, వాలీబాల్ టోర్నమెంట్ బుధవారం ఘనంగా నిర్వహించారు. యువతను క్రీడల వైపు ఆకర్షించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడిఓ అడ్డూరి బాబు ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిన ఈ టోర్నమెంట్ ఓపెనింగ్ సెర్మనీకి ఎంఈఓ శ్రీదేవి సభాధ్యక్షత వహించారు. సభాధ్యక్షులుగా ఎంఈఓ శ్రీదేవి, ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు పంతకాని సమ్మయ్య, కాటారం ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ మాధవి, క్లస్టర్ ఇంచార్జ్ గురుసింగ విజయలక్ష్మి, పిఈటి,పిడిలు పాల్గొన్నారు. టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కాటారం ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపల్ మాధవి, వైస్ ప్రిన్సిపల్ వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌కు బహుమతులు అందించిన దాతలు కుంభం రమేష్ రెడ్డి, సర్పంచ్ పంతకాని సడవలిలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాటారం పంచాయతీ సెక్రటరీ షఫీర్ ఖాన్, వివిధ క్లస్టర్ల ఇంచార్జిలు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్సిటీలో హెల్త్ క్యాంప్

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్టడీసెంటర్‌లో బుధవారం ఉచిత మెగా హెల్త్‌క్యాంప్ ను హైదరాబాద్ లోని రెనోవ దవఖాన చైర్మన్ పెద్దిరెడ్డి శ్రీధర్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ హెల్త్‌క్యాంప్‌ను ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రారంభించి మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన రెనోవ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వైద్య బృందం కళాశాలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు, విద్యార్థులకు ఉచితంగా వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు ఉద్యోగస్తుల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.అభినయ్ కుమార్, డా.కృష్ణ ప్రభాకర్, డా.రాధిక, డా.రేవతి, డా.తరుణ్ రెడ్డి, డా.భాస్కర్ గట్ల డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆచార్య రవీంద్రనాథ్, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ ప్రవీణ్, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ పాల్గొన్నారు.

# విద్యను కార్పొటీకరణ చేసేందుకు కుట్ర పన్నుతున్న కేంద్రం

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం విద్యను కార్పొటీకరణ చేసేందుకు కుట్రలు పన్నుతుందని ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ అన్నారు. బుదవారం రమేష్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన 2026 27 కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి నిరాశ మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 1,39,289 కోట్లు కేంద్ర బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే కేటాయించడం సిగ్గుచేటు అని అన్నారు. జిడిపిలో ఆరు శాతం ఖర్చు చేయాలనే లక్ష్యానికి చాలా దూరంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలు పేద కుటుంబాల పిల్లలకు విద్య అందుబాటులో లేకుండా కార్పొరేటీకరణ చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ బడ్జెట్



ఉందన్నారు. ఈ విధంగా విద్య పేద, మధ్యతరగతి వర్గాల వారికి విద్య అందరిని ద్రాక్షగా మిగులుతుందన్నారు. ఒకవైపు పాఠశాలల మూసివేత, ఉపాధ్యాయుల కొరత సౌకర్యాలు లేమీ ఉండగా వాటిని తీర్చే ఉద్దేశం బీజేపీ ప్రభుత్వానికి లేదన్నారు. ప్రభుత్వయూనివర్సిటీల పరిస్థితి దారుణంగా ఉన్నాయని కనీస సౌకర్యాలు కరువయ్యాయన్నారు. నిరుద్యోగ వ్యవస్థ దేశంలో పెరిగిపోయిందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 (ఎన్ఈపీ) అమలు చేస్తామని చెప్పే కేంద్ర ప్రభుత్వం దానికి అవసరమైన ఆర్థిక వనరులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ బడ్జెట్ అంతా కూడా విద్యను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ చేయడంలో భాగంగానే కుట్రలు పన్నుతున్నారన్నారు. కాబట్టి తక్షణమే విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలన్నారు. లేనియెడల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు అందించిన లైన్స్‌క్లబ్

**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

జెడ్పిహెచ్ఎస్ గురజాల పాఠశాలలో లైన్స్ క్లబ్ నర్సంపేట వారు 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. ఈ స్టడీ మెటీరియల్ బహుకరణ సభకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నర్సంపేట లైన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రముఖ విద్యావేత్త మోతే సమ్మిరెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి విద్యాభ్యాసంలో 10వ తరగతి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవడానికి ప్రామాణికంగా నిలుస్తుందని పదో తరగతిలో పట్టుదలతో కష్టించి చదువుకునే విద్యార్థులకి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఉద్బోధించారు.




పదో తరగతి విద్యార్థులు చక్కటి ప్రణాళికను ఏర్పాటు చేసుకొని ఉపాధ్యాయులు సూచించే టిప్స్ ను పాటించి వారి మార్గదర్శకత్వంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధులు కావాలని ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుకరిస్తున్న స్టడీ మెటీరియల్ మంచి మార్కుల సాధనకు ఉపకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ నర్సంపేట ప్రధాన కార్యదర్శి మోతే ఇంద్రసేనారెడ్డి, లైన్స్ క్లబ్ సేవా విభాగపు చైర్మన్ వీరమల్ల మాధవరెడ్డి, గురజాల గ్రామ విద్యాభివృద్ధి కమిటీ బాధ్యులు గాదె సాంబయ్య, ఉప సర్పంచ్ కే సారయ్య, వార్డ్ మెంబర్స్ ఎం రాములు, అరుణ ఉపాధ్యాయులు పి అర్పిత, ఈ చంద్రశేఖర్, ఏ చంద్రకళ, ఎండి రాయబోస్, బి రమేష్, ఏం రాజేష్, సిహెచ్ సంతోష్, గ్రామ ప్రముఖులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల భర్తీ నిరుద్యోగ నిర్మూలనలో ప్రభుత్వాలు విఫలం

**దుగ్గొండి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

ఉద్యోగాల భర్తీ నిరుద్యోగ నిర్మూణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయిందని ఏఐఎఫ్‌డివై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ అన్నారు. వరంగల్ జిల్లా గిర్నిబాయి లో జరిగిన ఏఐఎఫ్ టి వై రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో సంవత్సరానికి కోటి ఉద్యోగాల పేరుతో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 13 సంవత్సరాలు అవుతున్న ఉద్యోగాల భర్తీ చేయలేని బిజెపి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి రంగాలపై ప్రభుత్వ వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను విచ్ఛిన్నం చేసి ప్రైవేటు కార్పొరేషన్ శక్తులకు అంటగట్టి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కనుమరుగు అయ్యే విధంగా బిజెపి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం పేరుతో పది సంవత్సరాలు తెలంగాణను పాలించిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ సమస్య మీద కట్టుబడి ఉన్నామని జాబు క్యాలెండర్ అమలు చేస్తామని ప్రకటించి ఉద్యోగాల భర్తీ నిరుద్యోగ నిర్మూలన కోసం ఎలాంటి చర్యలు చేపట్టకపోగా ఆయా వార్షిక బడ్జెట్లలో తగిన నిధులు కూడా కేటాయించలేక పోయిందని అన్నారు. ఉద్యోగ,ఉపాధి నిరుద్యోగ భృతి కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని ఆరోపించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు విధానాలను తప్పుడు పరిపాలన ఎండగట్టాలని పిలుపునిచ్చారు. మార్చి 7న ఏఐఎఫ్ డివై రాష్ట్ర ప్లీనం ఓంకార్ భవన్ హైదరాబాదులో జరుపుతున్నట్లు ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ ఉపాధి తదితర యోజన రంగాల మీద తగిన భవిష్యత్తు కర్తవ్యాల అమలు కోసం తగిన కార్యక్రమాల రూపకల్పన ఉంటుందని కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరారు. ఏఐఎఫ్ డివై రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కర్ర హాసిరెడ్డి, ఉపాధ్యక్షులు మంద రవి, సహాయ కార్యదర్శి నీల రవీందర్, కోశాధికారి డి మధుసూదన్, కమిటీ సభ్యులు వీరమల్లు కిరణ్, జక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

అసమానతలకు, వివక్ష లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయదినోత్సవ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బుధవారం తెలంగాణ సామజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని కాన్ఫెరెన్స్ హాల్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్.ఎల్.నరసింహారావు ఆధ్వర్యంలో



కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ముందుగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయదినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ సమాజంలోని అన్నివర్గాలకు సమానత్వం, సాధికారత పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో వివక్షలు, అసమానతలు, వర్గాభేదలు లేకుండా చూడాలని, రాజ్యాంగంలోని హక్కులు, బాద్యతలు అందరికి అందాలని, బలహీన వర్గాలకు సమాన అవకాశాలు ఇవ్వాలని, సామజికన్యాయం అణగారిన వర్గాలకు అందేలా జిల్లాలోని అన్నిశాఖల అధికారులు ఈ అంశంపై అందరికి అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్‌లో పనిచేసే హౌస్‌కీపింగ్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమర్, బెన్ షాలోమ్, ఉద్యోగులు, సిబ్బంది హాజరయ్యారు.

# పశు పోషణ రైతులకు ఎంతో తోడ్పాటు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

పంటల సాగుతోపాటు పశుపోషణ రైతులకు ఎంతో తోడ్పాటును అందిస్తుందని మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ సర్పంచ్ జినుకల కనుకమల్లు అన్నారు. గ్రామంలో బుధవారం పాడి పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఆరోగ్య కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి పశువుల ఆరోగ్య కేంద్రం రావడం చాలా సంతోషం అన్నారు. గ్రామానికి పశువుల ఆరోగ్య కేంద్రం అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మండల పశు వైద్యులు జాటోతు మాంజిలాల్ గార్లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలోని రైతులకు చేయూత లభిస్తుందన్నారు. కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ కె రషీద్, గోపాలమిత్ర సూపర్వైజర్ జహంగీర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భాషబోయిన రమేష్, వార్డు సభ్యులు ఎదురబోయిన భద్రయ్య, మాజీ ఎంపీటీసీ భాషబోయిన వెంకన్న, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్, గోపాల మిత్ర సభ్యులు అబ్బపురి రమేష్, గ్రామ మల్టి పర్పస్ సిబ్బంది మంచోజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నాల్గోవార్డులో అన్నదమ్ముల పోటీ

**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**





-మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పట్టణంలోని నాల్గో వార్డులో ఇద్దరు అన్న దమ్ముల మధ్య పోటీ నెలకొంది. ఈ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున బీరం భరత్‌రెడ్డి పోటీలో నిలువగా బీఆర్ఎస్ పార్టీ తరుపున బీరం నాగిరెడ్డి బరిలో నిలిచారు. ఈ వార్డు జనరల్ రిజర్వ్ కావడంతో రెండు పార్టీలకు వీరిద్దరే అభ్యర్థులుగా దొరికారు. బీరం నాగిరెడ్డి గతంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. తమ్ముడు భరత్‌రెడ్డి మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ఈ సారి టిక్కెట్ దక్కించుకున్నారు. దీంతో ఇద్దరి మధ్య హోరాహోరిగా పోటీ ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఇద్దరు అన్నదమ్ములలో విజయం ఎవరిని వరిస్తుందో ఈ నెల 13 వరకు వేచి చూడాల్సిందే.

# పూర్తయిన కుంభాభిషేక మహోత్సవం

**జనగామ టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

శ్రీ రామలింగేశ్వర స్వామి పుష్కర ప్రయుక్త మహా కుంభాభిషేక మహోత్సవం సందర్భంగా ఐదవరోజు చివరి రోజు బుధవారం నాడు దేవాలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమం తోపాటు ఉదయం హోమము "మహా పూర్ణావతి", మధ్యాహ్నము "మహా కుంభాభిషేక మహోత్సవము", సాయంత్రము "శాంతి కళ్యాణ మహోత్సవం" తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ అప్పయ్య శాస్త్రి, కృష్ణమాచార్య సిద్ధాంతి వేద పండితులు, దేవాలయ పూజారి శివరాజ్, దేవస్థాన చైర్మన్ రామిని రాజేశ్వర్, ఉపాధ్యక్షులు మహంకాళి హరిశ్చంద గుప్తా, ప్రధాన కార్యదర్శి కోకల మల్లేశం, కోశాధికారి అయిత శ్రీనివాసులు, సభ్యులు ద్వారక దాస్ బజాజ్, పుల్లూరు శ్రీనివాస్, కాసం సురేష్, అల్లాడి మహేశ్వర్, అల్లాడి ప్రభాకర్, పెద్ది శ్రీనివాస్, టి.బాలాచారి, మారం శ్రీనివాస్, బచ్చు రమేష్, నాళ్ల మధు, మొగుళ్లపల్లి సిద్ధులు, బెల్లి శ్రీధర్ గుప్తా, దారం సోమయ్య తదిరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పులిగిల్ల అఖిల్ విరాళం

**బచ్చన్నపేట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :**

మండలంలోని రామచంద్రపురం గ్రామంలోని శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునః నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పులిగిల్ల నీరజ-సుధాకర్ దంపతులు వారి కోడలు కుమారుడు పులిగిల్ల వైష్ణవి-అన్వేష్ దంపతులు, చిన్న కుమారుడు పులిగిల్ల అఖిల్ (డాక్టర్ )రామచంద్రాపురం గ్రామ శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి రూ.1లక్ష 116లు విరాళముగా అందించారు. ఈ కార్యక్రమంలో బక్కెర సిద్దయ్య, ఆముదాల మల్లారెడ్డి, చొప్పరి అంజయ్య, అముదాల మోహన్ రెడ్డి, పైస నాగరాజు, వేములవాడ నరేష్ పాల్గొన్నారు.

# జాతరపై చిల్లర మాటలు మాట్లాడితే సహించేది లేదు

**ప్రతిదానికి రాజకీయ కోణంలో చూడడం పద్ధతి కాదు**

**ఇకనైనా బి ఆర్ఎస్‌పార్టీ నాయకులు మీపద్ధతులు మార్చుకోండి**

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండల చల్వాయి గ్రామంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ వచ్చేసి మేడారం జాతర గుడి నిర్మాణం కోసం 250 కోట్ల నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అలాగే మేడారం జాతరను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన ములుగు ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీను అన్న కి,అహర్నిశలు మేడారం జాతర కోసం ప్రతి పనిని దగ్గరుండి మరి చూసుకున్న మన ఆడబిడ్డ, మంత్రి సీతక్క కి, దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ కి,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి,ఎంపీ బలరాం నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మాట్లాడుతూ,మేడారం జాతర యొక్క విశిష్ఠతను ప్రపంచం నలుమూలల తెలియజేసేలా, అత్యంత సుందరంగా తీర్చిదిద్ది, సుమారు రెండు కోట్లకు పైగా భక్తులు మేడారం జాతర వచ్చి, వన దేవతలను దర్శించుకుని వెళ్ళడంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఆటంకాలు లేకుండా అన్ని తానై, అనుక్షణం కంటి మీద కునుకు లేకుండా పని చేసిన మన ఇంటి ఆడబిడ్డ మంత్రి దనసరి అనసూయ సీతక్క కి పాదాభివందనాలు తెలియజేస్తున్నాను అని, ఒక గిరిజన బిడ్డగా, గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరికి తెలియజేసేలా గుర్తులు చేపించి, ఒకప్పటి ఆదివాసీ నాగరికతను కళ్ళకు కనిపించేలా,మేడారం జాతరను అత్యంత సుందరమైన ప్రదేశంగా తీర్చిదిద్దడంలో సీతక్క పాత్ర మరువలేనిది.అసలు మేడారం జాతర జనవరి 28 నుండి 31 వరకు అంగరంగ వైభవంగా జరిగిందని, సీతక్క ఒక్కతే ఇంత పెద్ద జాతరను విజయవంతం చేయడాన్ని తట్టుకోలేక బిఆర్ఎ స్పార్టీ నాయకులు మతి భ్రమించి జాతర ఫెయిల్ అయింది అని, జాతర సక్సెస్ కాలేదని అసత్య ఆరోపణలు చేస్తున్నారని,అసలు జాతర గురించి తెలియని కేటీఆర్ కూడా జాతరలో భక్తులు చాలా ఇబ్బందులు పడ్డారని అనడం, జాతర సక్సెస్ కాలేదని మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు.అసలు జాతర రెండు కోట్లకు పైగా భక్తులు వచ్చి దర్శించుకుని మేడారం చాలా అభివృద్ధి చెందిందని,మేడారం తల్లుల విశిష్ఠత నలుమూలల వ్యాప్తి చెందింది అని భక్తులు అంటుంటే కేవల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం జాతర ఫెయిల్,జాతర ఫ్లాప్ ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారు తప్ప అసలు జాతర అంటే ఏమిటి? జాతర ఎక్కడ ఫెయిల్ అయింది, ఫెయిల్ అయింది అని చెప్పడానికి గల కారణాలు ఏంటో ఇప్పటివరకు చెప్పకపోవడం గమనార్హం, కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెయిడ్ ఆర్టిస్టులతో దొంగ రీల్స్ చేయిస్తూ మేడారం జాతరను మరియు సీతక్క కీర్తిని అభాసుపాలు చేయడానికి ప్రయత్ని స్తున్నారు అని అన్నారు.నిజంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఒక మారుమూల ప్రాంతంలో, వెనుకబడిన తెగలో పుట్టి తన ప్రాంతంలో జరుగుతున్న మేడారం జాతర అభివృద్ధి కోసం 250 కోట్లు పైగా తెచ్చి అభివృద్ధి చేస్తున్న సీతక్క ని చూసి ఇకనైనా గర్వించండి. ఇంకోసారి సీతక్క గురించి కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం గురించి కానీ అబద్ధం,అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు. మీరు నిజంగా ప్రజలపై అభిమానం ఉంటే ప్రజా సమస్యలపై కొట్లాడండి,మేము కూడా ఆహ్వానిస్తాం,మేము ఏదైనా తప్పు చేస్తే ప్రశ్నించండి తప్పులను సరిదిద్దుకుంటాం అంతేకాని మేము ఏం చేసిన తప్పు అంటే మాత్రం ఓర్చుకోం, మా సీతక్క గురించి తప్పుగా మాట్లాడితే అసలే సహించం ఖబర్దార్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,ఇస్సార్ ఖాన్,నాగమణి,సుమన్ రెడ్డి, పెండం శ్రీకాంత్,భూక్యా సుమలత,సంజన, హరి ప్రసాద్ తో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల,గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు,యూత్ నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలి

**సన్నధాన్యానికి బోనస్ రైతుల ఖాతాలో జమ చేయాలి.**

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి**



**గోవిందరావుపేట: ప్రభాతవార్త** బుధవారం సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పసర గ్రామంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తుమ్మల వెంకటరెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాట్లాడుతూ, రైతులకు ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలని,ప్రభుత్వం రైతులు సన్నధాన్యం పండిస్తే క్వింటాలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించింది. ధాన్యం డబ్బులు జమ అయిన రెండు రోజులలో బోనస్ డబ్బులు జమ చేస్తామని,హామీ ఇచ్చింది రైతులు ధాన్యం ప్రభుత్వానికి ఇచ్చి రెండు నెలలైనా నేటికీ బోనస్ డబ్బులు పడలేదని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఒక దఫా బోనస్ డబ్బులు విడుదల చేసినారు రైతులు అసలే ధాన్యం దిగుబడులు ఎకరాకు10 నుంచి 15 కింటాలు కూడా దిగుబడులు రాలేదని రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో ఖర్చులు పెరిగి పెట్టుబడి కూడా రావడం లేదని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే సన్నధాన్యం రైతులకు బోనస్ వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో పొదిళ్ల చిట్టిబాబు సోమ మల్లారెడ్డి సిపిఎంమండల కార్యదర్శి, తీగల ఆదిరెడ్డి, గుండు రామస్వామి,కాపా కోటేశ్వరరావు, ఖ్యాతం సూర్యనారాయణ, సోమల్లారెడ్డి,కడారి నాగరాజు ఐలయ్య కన్నోజ్ సదానందం తదితరులు పాల్గొన్నారు..

# తాయెా సీడ్ టి.ఎస్ 541 రైతు ప్రదర్శన క్షేత్రం.

**తెగుళ్లను తట్టుకొని ఎక్కువ దిగుబడి ఇచ్చె**

**టిఎస్ 541,టిఎస్ 656 రకాలు.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** తాయెా సీడ్స్ వారి మిరప పంట క్షేత్ర పదర్శనను. మంగపేట మండలం బ్రాహ్మణపల్లి "వాడే నాగయ్య" అనే రైతు వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన విత్తన కంపెనీ ప్రతినిధులు రైతులకు ప్రదర్శనగా ఉంచారు. సుమారు 200 మంది రైతులు టిఎస్ 541 పంట ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు రైతులతో మాట్లడుతూ... తాయెా సీడ్స్ విత్తనం వేయడం ద్వారా పంటలో పలు రకాల తెగుల్లను తట్టుకునే శక్తిని కలిగి,ఎక్కువ దిగుబడులు.పొందవచ్చు అన్నారు.ఈ రకం విత్తనంలో చివరి కొమ్మవరకు కూడా కాయలు ఉండటమే టిఎస్ 541 యెక్క ప్రత్యేకత అన్నారు. అంతేకాకుండా కాయలు మంచి ఎరుపు రంగు కలిగి, ఆకర్షనీయంగా ఉండి, మంచి సైజు కలిగి ఉంటుందన్నారు. తాలు శాతం తక్కువగా ఉంటూ.. అధిక దిగుబడిని ఇస్తుందని కంపెని ప్రతినిధి చెన్న.శ్రీధర్ రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విత్తన కంపెనీ డిస్ట్రిబ్యూటర్ శ్రీ వెంకటేశ్వర వెంటర్ ప్రైజెస్ యాజమాన్యం బత్తుల.ప్రణిత, కంపెనీ ఫీల్డ్ అసిస్టెంట్, ఇతర రైతులు పాల్గొన్నారు.













# ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి సీతక్క.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**



చర్ల మండలం గన్నవరం కాలనీకి చెందిన భక్తులు మేడారం వనదేవతల దర్శనానికి వస్తున్న క్రమంలో వారు ప్రయాణిస్తున్న బొలోరో వాహనం మేడారం సమీపంలో మూలమలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది.ఈ వాహనంలో ప్రయాణిస్తున్న సుమారు 25 మందికి తీవ్ర గాయాలు కాగా 19 మంది ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద బాధితులని మంత్రి సీతక్క పరామర్శించి, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు.తీవ్ర గాయాల పాలై న వారిని అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించారు.

# బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉండేది.

**మంగపేట ఫిబ్రవరి4, ప్రభాత వార్త.**

ప్రజా ప్రభుత్వ ఏర్పాటు జరిగిన దగ్గర నుండి ములుగు అభివృద్ధి ఎలా ఉందొ అందరికి తెలుసునని అభివృద్ధి అంటే అది ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం అని నిరూపించినది కాంగ్రెస్ పార్టీయేనని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య. మంగపేట మండలం లోని కమలాపురం గ్రామం లో గ్రామ కమిటీ అధ్యక్షులు బేవార సత్యనారాయణ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడుతూ. నిన్నటి రోజు కొన్ని ప్రింట్ మీడియా పేపర్ లలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేసిన వాక్యాలను ఆత్మ పరిశీలన చేసుకోవాలి అని అన్నారు ములుగు జిల్లా లో పదేండ్లలోబీ ఆర్ ఎస్ పార్టీ అధికారం లో వున్నప్పుడు ఎం అభివృద్ధి చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసురుతున్నాం అని తెలియజేస్తున్నాము ములుగు అభివృద్ధి ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో మా ఆడబిడ్డ మంత్రి సీతక్క చొరవ తో అభివృద్ధి లో పరుగులు పెడుతున్న మాట వాస్తవం కాదా ములుగు గ్రామ పంచాయతీ ను మున్సిపాలిటీ చేసింది, ములుగు బస్టాండ్ ను అత్యాధునికత టెక్నాలజీ తో నిర్మాణం ను,ములుగు లో నర్సింగ్ కాలేజ్ ను,నూతన మ్నల్లపల్లి మండలం ను దివంగత నాయకులు ప్రతిపక్ష నాయకులు జేడీ అనే నామకరణం చేసింది,ఏటూరునాగారం లో బస్ డిపో ను, ఫైర్ స్టేషన్ ను ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నో ఘనంకలు చేసిన ఘనత సీతక్క గారిది అదేవిధంగా మేడారం మహా జాతర విజయవంతం అవ్వడం పట్ల జిర్ణించుకోలేని బీ ఆర్ ఎస్ నాయకులు మీ ఆధ్వర్యంలో తిన్న ప్లేట్ కు ఒక్కొదానికి రూపాయలు 10,000 ఖర్చులు రాసింది మీరు కాదా ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతిదంట్లో అవినీతి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ వేసిన గొంగళి అక్కడ నే వున్నది సీతక్క ఆధ్వర్యంలో శాశ్వతం గా నిలిచిపోయేలా అభివృద్ధి పనులు చేసి మేడారం ను ప్రపంచ స్థాయి తీసుకెళ్లిన ఘనత సీతక్క గారిది అన్ని తానై అధికారుల సమన్వయము తో సక్సస్ చేసింది చూసి సోషల్ మీడియా వేదికలలో బీఆర్ ఎస్ పెయిడ్ ఆర్టిస్ట్ లతో బురద జల్లాలి అని చూస్తే లీగల్ గా ముందుకు వెళ్తాము అని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమం లో... జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు...



# రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద....

**వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త ఫిబ్రవరి 4** రానున్న వేసవిలో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మిషన్ భగీరథ నీటి సరఫరాపై ముందస్తు చర్యలపై జిల్లాలోని వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, డిపిఓ కల్పన, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ నిర్మల తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ పిహెచ్సీలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర సంస్థల్లో మిషన్ భగీరథ నీటి కనెక్షన్ లేని చోట్ల వివరాలను నివేదికల రూపంలో తక్షణమే అందించాలని అధికారులను ఆదేశించారు.వచ్చే వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రతి మండలంలో తాగునీటి వనరుల పరిస్థితిని సమగ్రంగా సమీక్షించాలని, అవసరమైన చోట బోర్‌వెల్ మరమ్మత్తులు, మోటార్ల మార్పిడి, పైప్‌లైన్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని సూచించారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైతే ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకులు, సంపులు, పంప్ హౌసుల పనితీరును తరచుగా తనిఖీ చేయాలని, లోపాలు గుర్తించిన వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా 8 రిజిస్టర్లు నిర్వహించాలని, గ్రామాల్లో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ లేని ఇండ్లను గుర్తించి కనెక్షన్ ఇప్పించే బాధ్యతను సర్పంచ్‌లు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ గ్రామాల్లో నీటి వృధాను అరికట్టేందుకు గ్రామ ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే గ్రామాల్లో పశువుల దాహార్తి తీర్చేందుకు తగిన నీటి ట్యాంకులు ఏర్పాటు చేసే బాధ్యతను సంబంధిత అధికారులు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

## పరకాల అభివృద్ధి ఘనత బీఆర్ఎస్ పార్టీది

పరకాల, ఫిబ్రవరి 4 (ప్రభాత వార్త)



తెలంగాణను బీడు భూమిగా మార్చిన కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని బొడ్రాయి సెంటర్ వద్ద మున్సిపల్1,2,3,12,13,15,22 వార్డుల బిఆర్ఎస్ కౌన్సిలర్ల అభ్యర్థుల గెలుపు కోసం కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ...రెండేళ్ల కాంగ్రెస్ పాలన చూసిన పట్టణ ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పేందుకు ఎదురు చూస్తున్నారన్నారు. 2014కు ముందు తరువాత అన్న రీతిలో పరకాల అబివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. 100 పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల భవనం, పురపాలక సంఘం కార్యాలయం, మహా ప్రస్థానం, రోడ్లు, సెంట్రల్ లైటింగ్, ట్యాంక్ బండ్, బోటింగ్‌లతో ఆహ్లాదం పంచామన్నారు. రెండేళ్ల కాలంలో అన్నీ మసకబారిపోతున్నాయని తాను వందల కోట్లు తెచ్చి అభివృద్ధి చేస్తే దద్దమ్మ కాంగ్రెస్ హయాంలో ముప్పై కోట్లు కూడా రాలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఇంటికి విధిగా సంక్షేమ పథకాలు అందాయన్నారు. మధ్య దళారుల బెడద లేకుండా నేరుగా లబ్ధిదారులకు పథకాలు అందించిన ఘనత నాటి సీఎం కేసీఆర్‌దే అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మర్చిపోవడమే కాకుండా అనేక సంక్షేమ పథకాలను నిలిపి వేసిందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం కో సం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన జాతిపిత కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి కుట్రలు సాగవని వారు హె చ్చరించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయలేక ఆధారాలు లేని ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ డ్రామాలు ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాబోతుంది.. రాబోతుంది అనే మాటలే తప్పా ఎక్కడా చేతలు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఘన విజయం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా కాంగ్రెస్ పార్టీలో మార్పు వచ్చే అవకాశం ఉంటుందని, లేనియెడల పాత పద్ధతిలోనే కొనసాగే అవకాశం ఉంటుందన్నారు. ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గణ విజయం సాధించే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వికలాంగుల సంక్షేమ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, నాయకులు నిప్పాని సత్యనారాయణ, మేడిపల్లి శోభన్ బాబు, శ్రీనివాస్ రెడ్డి, గంట కళావతి, ఇంగిలి వీరేష్, బోచ్చు బాబురావు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థిని కొనుగోలు చేయడం సిగ్గుచేటు

**పరకాల ఫిబ్రవరి 4 (ప్రభాత వార్త )** బీజేపీ అభ్యర్థిని బిఆర్ఎస్ కొనుగోలు చేయడం సిగ్గుచేటని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు తీవ్రంగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీరుపై ఆయన ధ్వజమెత్తారు. బుధవారం పరకాల పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశానికి హన్మకొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, పరకాల ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సంతోష్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు సంపాదించిన డబ్బులతో ఇతర పార్టీల అభ్యర్థులను కొనుగోలు చేయడం మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆర్థిక అహంకారానికి నిదర్శనమన్నారు. గతంలో కూడా ఇలాంటి రాజకీయాలు చేసిన బీఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారని, మళ్లీ అదే పద్ధతి అనుసరించడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. బీజేపీ అభ్యర్థులు డబ్బులతో రారని, అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వస్తారని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ అభ్యర్థిని బెదిరించి కొనుగోలు చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యంపై దాడి అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థిని బెదిరించి కొనుగోలు చేసిన బీఆర్ఎస్‌కు పతనం తప్పదన్నారు. బీఆర్ఎస్



దిగజారుడు రాజకీయాలను ప్రజలు మర్చిపోలేదని చెప్పారు. గతంలో బీఫారమ్‌లతో గెలిచిన ఎమ్మెల్యేలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు మాజీ ఎమ్మెల్యేకు గుర్తు లేవా అని ప్రశ్నించారు. బీజేపీలో నికార్సైన కార్యకర్తలే ఉన్నారని, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. 14వ వార్డులో జరిగిన ఘటన ఓటర్లను అవమానించే నీచ రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.ప్రజాస్వామ్యం గెలవాలంటే బీజేపీ పార్టీని గెలిపించాలని నాయకులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవనూరి మేఘనాథ్ పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం నడికుడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్ బాసాని సోమరాజు చంద్రమోళి సల్పల సురేష్ తదితరులు పాల్గొన్నారు

## అంతుచిక్కని స్వతంత్రుల అంతరంగం

**( పరకాల ప్రభాత వార్త )** మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దిగిన అభ్యర్థుల అంతరంగం అర్థంగాక ప్రధాన పార్టీలు అయోమయం వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్, బి ఆర్ఎస్, బీజేపీ పార్టీలలో గ్రూపు రాజకీయాలు కారణంగా పార్టీ టిక్కెట్ ఆశించి భంగపడిన వ్యక్తులు ప్రస్తుతం స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దిగారు. మరికొంత పార్టీని ఆయా పార్టీల నేతలే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయమని సలహాలు కూడా ఇచ్చారు. పరకాల మున్సిపాలిటీ నుంచి మొత్తం 18 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.కొంత మంది స్వతంత్ర అభ్యర్థులుగానే తమ గెలుపు సునాయాసమని భావించి స్వతంత్ర అభ్యర్థులుగా దిగారు. అదే తరుణంలో టిక్కెట్ ఆశించి భంగపడ్డ నాయకులను బుజ్జగిస్తూ బి ఫారం లేకున్నా తమ మద్దతు మీకేనంటూ కొంత మంది నేతలు తమ అనుచరులను స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల బరిలోకి దించారు. దీంతో వీరు ఎటువైపు మొగ్గుచూపుతారన్నదీ ఇతమిద్దంగా ఎవ్వరూ చెప్పలేకపోతున్నారు. ఏది ఏమైనా స్వతంత్ర అభ్యర్థుల అంతరంగం ఎవ్వరికీ అంతుచిక్కడం లేదు. దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫలితాలపై ప్రభావం ఉండవచ్చని భావిస్తున్నరు.

# ఏటూరునాగారం వార్త

## సీఎం కప్ క్రీడల పై సమీక్ష సమావేశం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 4:



మండల కేంద్రంలో గురువారం నిర్వహించ నున్న సీఎం కప్ క్రీడల నేపథ్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సీఎం స్పోర్ట్స్ కప్ మండల కమిటీ చైర్మన్ ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ 2025మండల స్థాయి క్రీడలు స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ ఏటునాగారం గ్రౌండ్ లో గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవుతాయని , క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు సమీక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో డి.టి రాహుల్ కమిటీ కన్వీనర్ మరియు ఎంఈఓ కొయ్యడ మల్లయ్య, ఎస్సై రాజకుమార్ , మరియు ఎస్ జి ఎఫ్ ఐ మండల కార్యదర్శి రమేష్, పి ఈ టి లు స్వరూప, మధు, రవి, క్లస్టర్ ఇంచార్జ్ లు సిహెచ్.పద్మశ్రీ, ఎండి మున్వర్, స్పోర్ట్స్ ఇంచార్జ్ ఎండి అక్రమ్, పి. డి వెంకటేశ్వర్లు, పి. డి వెంకట్ లు తదితరులు పాల్గొన్నారు.

## గీసుగొండ కేజీబీవీలో మానవ అక్రమ రవాణాపై పోలీసుల అవగాహన సదస్సు

విద్యార్థినుల్లో చైతన్యం అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచనలు

**గీసుగొండ ప్రభాతవార్త.** బాలికల భద్రత, వారి భవిష్యత్తు రక్షణ లక్ష్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఎ.ఎచ్.ట.యు) ఆధ్వర్యంలో గీసుగొండ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో మానవ అక్రమ రవాణాపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ జె. శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో ఏఎస్సై భాగ్యలక్ష్మి, పోలీస్ కానిస్టేబుల్ జి. రామారావు విద్యార్థినులతో నేరుగా మాట్లాడి మానవ అక్రమ రవాణా ముఠాలు ఉపయోగించే మాయమాటలు, తప్పుడు ఉద్యోగాల ఆఫర్లు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు, బాలికలను లక్ష్యంగా చేసుకునే నేరాల గురించి విపులంగా వివరించారు. గ్రామీణ ప్రాంతాల బాలికలు, విద్యార్థినులు మోసగాళ్ల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అపరిచితుల మాటలు నమ్మకూడదని, వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసులకు లేదా పాఠశాల ఉపాధ్యాయులకు



సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న 100, 181 వంటి హెల్ప్‌లైన్ నంబర్ల సేవలను వినియోగించుకోవాలని, చట్టపరమైన రక్షణ చర్యలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని, మానవ అక్రమ రవాణా నిర్మూలనలో సమాజం కూడా భాగస్వామ్యం కావాలని పోలీసులు పిలుపునిచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**ధర్మసాగర్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)**

:ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2026 సంవత్సరానికి గాను ప్రాముఖ్యత నివారణ చిట్కాలు అనే థీమ్‌తో ప్రపంచవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా వైద్యాధికారి మరియు పి ఓ ఎన్ సి డి ఆదేశాల మేరకు ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ నివారణ ప్రారంభ లక్షణాలు స్క్రీనింగ్ పరీక్షల ప్రాముఖ్యత క్యాన్సర్‌పై ఉన్న అపోహలు స్క్రీనింగ్ పరీక్షలు ఎక్కడ పొందవచ్చో అలాగే చికిత్సకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల వివరాలను ప్రజలకు వివరించారు. క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశాలు అధికంగా ఉంటాయని వైద్యులు



తెలిపారు. క్యాన్సర్‌పై అవగాహనతో పాటు నియమిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవాలని వైద్యులు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారి డా ఆర్ జగదీశ్వర్ ప్రసాద్ పిడిఎంఒ డా రుచిత సూపర్వైజర్ కె రామ్మోహనరావు సీనియర్ అసిస్టెంట్ రాధిక నర్సింగ్ ఆఫీసర్లు రామేశ్వరి మున్ని హెల్త్ అసిస్టెంట్లు కాజా అజీముద్దీన్ విద్యావతి ఆయుష్ ఫార్మసిస్ట్ కె శ్రీకాంత్ రాఘవేందర్ శాంతి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ పోరు : ఇంటింటి ప్రచార హోరు

**! అభ్యర్థుల భీనానాభీ కష్టాలు ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకం**

**( పరకాల ప్రభాత వార్త )**

పరకాల పురపాలక సంఘం ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. ప్రధాన పార్టీలకు తమ పార్టీయే మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవాలనే తపనతో వ్యవహరిస్తున్నాయి. ఈ క్రమంలో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఉదయం లేచిందే మొదలు తమ తమ అనుచరణ గణాన్ని సమీకరించుకొని ప్రచారానికి సన్నద్ధులై తమ పరిధిలోని కౌన్సిలర్ వార్డు పరిధిలో ఓటర్ల ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఒకే వార్డు ఒక పార్టీ తర్వాత మరో పార్టీ వాళ్లు వచ్చి తమకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ క్రమంలో పరకాల పురపాలక సంఘం పరిధిలోని 22 కౌన్సిలర్ వార్డులలో ఎన్నికల కోలాహలాన్ని రాజేస్తోంది. ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఒక పార్టీ మీద మరో పార్టీ విమర్శనాస్త్రాలు సంధిస్తుండడం వింత గొలుపుతున్నదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఆయా అభ్యర్థులు తమ తమ గెలుపు కోసం నానా కష్టాలు పడుతుండడం గమనార్హం. ఎలాంటి నజరానాలు అందిస్తున్నారని ఆరా తీస్తూ, అందుకు రెట్టింపు స్థాయిలో నజరానాలు ఇవ్వడానికి సన్నద్ధులవుతున్నారు. ప్రస్తుత ఎన్నికలలో ఖర్చు ఎంతైనా పర్వాలేదనే పోటీ తత్వం స్పష్టంగా సాక్షాత్కరిస్తుంది. చుక్క, ముక్క, రొక్కం అందించకుంటే అవి ఎన్నికలే కావు అన్న తరహాలో ఎన్నికల పర్వం కొనసాగుతుండడం గమనార్హమని రాజకీయ విశేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అందుకే ప్రధాన పార్టీలు ఈ ఎన్నికలలో కొత్త తరహా పద్ధతులను చేపట్టినట్లు తెలుస్తున్నది. ఏమైనప్పటికీ ఎన్నికలకు ప్రచారానికి సమయం తక్కువ ఉండడంతో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి నూతన పద్ధతులను అవలంబిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఈసారి పరకాల పురపాలక సంఘం ఎన్నికల ఫలితాలు మాత్రం గతంలోలా ఉండకపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతుండడం విశేషం.

## సఫలమైన ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల సమస్యలు

**ఆర్టీసీ అద్దె బస్సు యజమానులకు, డ్రైవర్లకు మధ్య కుదిరిన ఒప్పందం**

**అద్దె బస్సు డ్రైవర్ల ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం. రామ్ రెడ్డి**

**ఫిబ్రవరి 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



ఆర్టీసీ అద్దె బస్సు ఓనర్స్ అసోసియేషన్ కు మరియు అద్దె బస్సు డ్రైవర్ల సంఘం నాయకులకు మధ్య బుధవారం ఒప్పందం కుదిరింది. బుధవారం ఉదయం ప్రెస్ క్లబ్ లో అద్దె బస్సు డ్రైవర్ల అసోసియేషన్ నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి తమ సమస్యలు పరిష్కారం కాకపోతే ఐదో తారీకు ఉదయం మొదటి బస్సు నుండి బస్సులు ఆపుతామని ప్రెస్ మీట్ ద్వారా అద్దె బస్సు డ్రైవర్లు అద్దె బస్సు ఓనర్స్ అసోసియేషన్ నాయకులకు అల్టిమేట్ ఇచ్చారు. గతంలో 2024లో జరిగిన ఒప్పందం ప్రకారం డ్రైవర్లకు 15000 నుండి 17,600 కు పెరిగిందని, ఒప్పందం ప్రకారం 2026 జనవరి నుండి 3000 రూపాయలు పెరగనుండగా ఇప్పుడు కేవలం 1400 వందలు మాత్రమే పెంచుతామని అద్దె బస్సు ఓనర్స్ అసోసియేషన్ తెలియజేయడంతో గత్యంతరం లేక సమ్మెలోకి వెళ్తామని ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు. విషయం తెలుసుకున్న హెయిర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు దిగివచ్చి ఒప్పందం కుదుర్చుకున్నారు. బుధవారం మధ్యాహ్నం హైర్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం రామిరెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు లక్కం ప్రభాకర్ కు అద్దె బస్సు డ్రైవర్లకు జరిగిన ఒప్పందం ప్రకారం 3000 రూపాయలు పెంచమని డ్రైవర్ల అసోసియేషన్ వారు డిమాండ్ చేయగా బుధవారం జరిగిన ఒప్పందం ప్రకారం 2400 రూపాయలు పెంచడం జరిగింది అని అద్దె బస్సు ఓనర్ల అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. రామిరెడ్డి తెలియజేశారు. వారికి ఎక్స్‌ప్రెస్ బస్సు డ్రైవర్లకు జీతం 21, 000, రూపాయలు, పల్లె వెలుగు బస్సు నడిపే డ్రైవర్లకు బస్సులకు 20,000 వేలు ఇవ్వడానికి ఇరువురి మధ్య ఒప్పందం కురిందని హైర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం రామ్ రెడ్డి తెలియజేశారు. ఒప్పందం కోరడంతో అద్దె బస్సులు యధావిధిగా నడుస్తాయని డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరి ఒక ప్రకటనలో తెలియజేశారు. జీతభత్యాలతో పాటు ఈ క్రింది సమస్యలు కూడా పరిష్కారం అయ్యాయని ఇరు వర్గాల నాయకులు తెలియజేశారు. బస్సుపై డ్రైవర్గా చేస్తూ సంవత్సరం దాటిన డ్రైవర్ కు దసరా బోనస్ గా 3500 ఇవ్వడానికి నిర్ణయించామని, ప్రతి డ్రైవర్ కు సంవత్సరానికి రెండు జతల యూనిఫాం ఇవ్వటానికి అంగీకారం కుదిరిందని, నైట్ హాల్ట్ సర్వీసులకు నైట్ అవుట్ బత్తాగా 150 రూపాయలు ఇవ్వడానికి అంగీకారం కుదిరిందని, డిపోలో బస్సులకు పిపిసి పెట్టిన, ఆటోనగర్ గ్యారేజ్ కి వెళ్లవలసి వచ్చిన డ్రైవర్ కు వేతనంతో కూడిన భత్య ఇవ్వడానికి ఒప్పందం అయిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం. రామిరెడ్డి, రాష్ట్ర గౌరవాధ్యక్షులు లక్కం ప్రభాకర్, డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు బి. హరికృష్ణ, వరంగల్ 1 డిపో అధ్యక్షుడు కొలిపాక ఉపేందర్, సెక్రటరీ రాగుల గణపతి, వరంగల్ 2 డిపో అధ్యక్షుడు బొమ్మ కంటి సంజీవ, కార్యదర్శి తిరుపతి, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు షేక్ మైపాషా, జూలూరు జగన్, హనుమకొండ డిపో అధ్యక్షుడు వైనాల శ్రీనివాస్, సెక్రటరీ గడ్డం శ్రీను, ఉపాధ్యక్షులు ఆరూరి రామారావు, చొప్పరి అనిల్, కుప్పం కళాధర్, ఆరూరి రామారావు లతోపాటు ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఉప్పనపల్లి నాగేశ్వరరావు సంతాప సభ

**,కాజీపేట్ ఫిబ్రవరి04(ప్రభాత వార్త)**

కామ్రేడ్ ఉప్పనపల్లి నాగేశ్వరరావు ఆశయ సాధన కోసంకమ్యూనిస్టులు కృషిచేయాలి,సంతాప సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ ఉప్పెనపల్లి,నాగేశ్వరరావు సంతాప సభ, పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట పారడైజ్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు, ఈ సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ వి నాగేశ్వరరావు విద్యార్థి దశవిద్యార్థి నాయకుడిగా ఎదుగుతున్న క్రమంలో ఈ సమాజంలోని అన్యాయాలను ఎదిరించడానికి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకుని కష్టజీవుల కష్టాన్ని, శ్రమజీవుల,శ్రమను,దోచుకుంటున్న భూస్వాముల అన్యాయాన్ని ఎదిరించి తన ప్రాంతంలోని అన్ని గ్రామాలలో కూలి సంఘాలను స్థాపించి, కూలిరేట్ల పెంపుకై, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయాలని,నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టులు, సిపిఎం పార్టీ పోరాటాలు నిర్వహించి ఆర్థిక, , జిల్లా కమిటీ సభ్యులు టి. ఉప్పలయ్య, గొడుగు వెంకట్, ముంద సంపత్, జి. రాములు ఎల్ .దీప, కాడబోయిన లింగయ్య, దొగ్గల తిరుపతి,కాజీపేట మండల కార్యదర్శి ఒరుగంటి సాంబయ్య, మండల కమిటీ సభ్యులు కారు ఉపేందర్, జంపాల రమేష్, సంటి రవి, మాజీ ఎంపీపీ వర్రె.ఎల్లయ్య,కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ దాదబోయిన శ్రీకాంత్ యాదవ్, మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్, నాయకులు యాదవ రెడ్డి, శరీర, అవయవ దాన సదాశయ ట్రస్ట్ రాష్ట్రచైర్మన్ శంకర్రావు, జిల్లా చైర్మన్ దళపతి,నాగేశ్వరరావు సతీమణి లక్ష్మి , కుమారుడు వినయ్, కోడలు కూతురు, అల్లుడు ఇతర కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.




## ఎంపీపీ ఎస్ పాఠశాల తనిఖీచేసి విద్యార్థులతో భోజనం చేసిన సర్పంచ్

**ధర్మసాగర్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)**



:హనుమకొండ జిల్లా వేలేరు మండలం కమ్మరిపేట గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలను సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కమ్మరిపేట సర్పంచ్ జోడుముంతల కిరణ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాలలో మధ్యాన భోజనం స్వయంగా తీసుకుని భోజన నాణ్యత పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యంగా ఉండాలని పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిలువూరి సూర్యనారాయణ పాల్గొని విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా పరిస్థితులు తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేందుకు గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులు ఉపాధ్యాయుల్లో ఉత్సాహాన్ని నింపిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడ్డ వ్యక్తికి 30 రోజుల జైలు శిక్ష

**కాజీపేట్ ఫిబ్రవరి04(ప్రభాత వార్త)**



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు టి,సత్యనారాయణ ఏసీపీ వరంగల్ ట్రాఫిక్ పర్యవేక్షణలో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సిఐ,పి.వెంకన్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. రెగ్యులర్ చెకింగ్ లో పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిశివరాత్రి.దేవయ్య అనే వ్యక్తి మంగళవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. మద్యం మత్తులో వాహనం నడుపుతూ 11 సార్లు పట్టుబడ్డ వ్యక్తికి 30 రోజుల జైలు శిక్షను విధిస్తూ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్. ఫాతిమా చిన్నప్ప తీర్పునిచ్చారు.

## హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిని కలిసి62డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు

**,కాజీపేట్ ఫిబ్రవరి04(ప్రభాత వార్త)**

హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఇనిగల వెంకటరమణారెడ్డిని, 62డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాచర్ల.జయకర్, కుమ్మరి. రవికుమార్,కుమ్మరి.సతీష్, పుట్ట.తిరుపతి కలిసి పూలమాలతో సత్కరించిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్

**వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త: 4 ఫిబ్రవరి**

మునిసిపల్ ఎన్నికలను పురస్కరించుకుని వరంగల్ జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ) ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మునిసిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్



ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, ఆర్డీఓ సుమాడిపిఓ కల్పన, డిబిసిడిఓ పుష్పలత, ఆదనవు పీఆర్ ఓ ప్రేమలత, పాల్గొన్నారు.

# వరంగల్ వార్త



## చేనేత కార్మికుల కు అవగాహన శిబిరం

**వరంగల్ సిటీ ఫిబ్రవరి4 ప్రభాతవార్త**



వరంగల్ చేనేత దర్రీకి భౌగోళిక గుర్తింపు (జిఐ) గ్లోబల్ ఐడెంటిటీ పై కార్మికులకు అవగాహన శిబిరం ను వరంగల్లో నిర్వహించారు. నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, నోయిడా, టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, హ్యాండ్లూమ్స్ అభివృద్ధి కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో భౌగోళిక సూచిక (జిఐ) యూజర్ అధికరణ శిబిరం ను పద్మశాలి ట్రస్ట్ ఫంక్షన్ హాల్ వరంగల్ కొత్తవాడ లో విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బి.ఎస్. గణేశా, నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రీజినల్ ఇన్చార్జ్, హైదరాబాద్ రాబాద్, తేజస్ ఎస్.జె, సీఈఓ, జిఐ టాగ్, బెంగళూరు కె. జయరావు, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్, వరంగల్, శ్రీ చిప్ప వెంకటేశ్వర్లు నేత, వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ శిబిరం యొక్క ప్రధాన ఉద్దేశ్యం స్థానిక చేనేత కార్మికులకు భౌగోళిక సూచిక



(జిఐ)సర్టిఫికేట్ పొందడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. జి ఐ సర్టిఫికేషన్ ద్వారా వరంగల్ దర్రీలు వంటి సంప్రదాయ హ్యాండ్లూమ్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు, మార్కెట్ విస్తరణ, లాభదాయకతను పొందగలరని సూచించారు. జి ఐ బ్రాండ్ ఈ ప్రాంతానికి విలువను పెంచడమే కాకుండా మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి తోడ్పడుతూ, ఎగుమతులను పెంచుతుంది అన్నారు. జి ఐ సర్టిఫికేషన్ ద్వారా కళాకారులను శక్తివంతం చేయడం, సంప్రదాయాలు తో కూడిన విలువలు నేతదారుల పద్ధతులను రక్షి ంచడం, అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త అవకాశాలను సృష్టించడం సాధ్యమవుతుందని శిబిరం ద్వారా తెలియజేశారు.

## సీఎం కప్పు క్రీడలు
## 2026 మండల స్థాయి సెలక్షన్స్

**గీసుగొండ ప్రభాతవార్త .**



గీసుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో " సీఎం కప్పు క్రీడల" మండల స్థాయి సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది .ఈ ప్రారంభ సమావేశానికి ఎంపీడీవో కృష్ణవేణి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా ఉప సర్పంచ్ కోట ప్రమోద్, వార్డు నెంబర్లు, గ్రామ ప్రజలు, క్రీడాకారులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశ ప్రారంభంలో హై స్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థిని ,విద్యార్థులు కల్చరల్ ప్రోగ్రామ్స్ లో పాల్గొని అందరిని ఆశ్చర్య చెకితులను చేశారు. యోగాసనాలతో నృత్యం చేసి అందర్నీ ఆకట్టుకొని సంతోషపెట్టారు. సమావేశంలో ఖివక్తలుఖి మాట్లాడుతూ" సీఎం కప్ క్రీడలు" మొదట గ్రామంలో, క్లస్టర్ లో, చివరగా మండల స్థాయిలో పోటీలు నిర్వహించి క్రీడాకారుల ఎంపిక నిష్పక్షపాతంగా చేశామని చెప్పారు. ఉపాధ్యాయులుమాట్లాడుతూక్రీడల ద్వారా స్నేహభావం పెరుగుతుందని, సామాజిక అవగాహన ఏర్పడుతుందని, విద్యార్థుల ,యువకుల శారీరక, మానసిక ఆరోగ్యము మెరుగుపడుతుందని, ఆటలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే స్వభావం అలవడు తుందని , ఒక టీం లో ఆడినప్పుడు వ్యక్తుల మధ్య కోఆర్డినేషన్ ఎట్లా పెంపొందించుకోవాలో నేర్చుకుంటారని తెలిపారు. ఆటల ద్వారా ఆరోగ్యం , ఖిమానసిక వికాసం ఖిఅభివృద్ధి చెందుతుందని , విద్యార్థుల మానసిక ఎదుగుదల చదువులలో ముందంజ వేయడానికి దోహదపడుతుందనిఅన్నారు. గీసుగొండ గ్రామ సర్పంచి రాజ్ కుమార్ ,ఎంపీడీవో వాలీబాల్, కోకో, కబడ్డీ " ఆటలను ప్రారంభించారు. తదనంతరం సర్పంచ్ క్రీడాకారులందరికి భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోకన్వీనర్ ఖిఎం ఇ ఓ ఖి రవీందర్ , స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె . సుభాష్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నమ్రత , మండల ఎంపీ వో పాక శ్రీనివాస్, ఎంపీడీవో సూపర్డెంట్ కమలాకర్ , పంచాయతీ సెక్రెటరీ రాజేంద్రప్రసాద్ , మండల క్రీడ హెచ్డిఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ ప్రధానంగా క్రీడా నిర్వహణ కర్తలైన ఫిజికల్ డైరెక్టర్లు కృష్ణ , సుధాకర్, రాజు, హేమలత తదితరులు పాల్గొన్నారు. ఆటలు కోకో, కబడ్డీ. పాటల పోటీలు నిర్వహించారు .



## దేశ వ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి

**వరంగల్ సిటీ ఫిబ్రవరి4 ప్రభాతవార్త**



దేశవ్యాప్తంగా కార్మికుల సారత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో రంగసాయిపేట సెంటర్, గౌచర్ల క్రాస్ లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మాట్లాడారు. దేశంలో కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది అన్నారు. దేశంలో పెట్టుబడిదారులకు ఇస్తున్న ప్రాధాన్యత కార్మిక వర్గానికి, రైతాంగానికి ఇవ్వడం లేదు అన్నారు. టాటా బిర్లా కాపర్ అంబానీ ఆదాని లాంటి పెట్టుబడుల వైపే పని చేస్తున్న విధానాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను లేకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం కొనసాగిస్తుంది. కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా సమ్మె నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వరంగల్ లో ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఒక సదస్సు ను కూడా ఫిబ్రవరి 6వ తారీఖున జరపాలని కార్మిక సంఘాల నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే యం నాయకులు రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి రాచర్ల బాలరాజు, ఐఎఫ్టియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఐ ఎఫ్ టి యు వరంగల్ నగర కార్యదర్శి బన్న నర్సింగం, నగర అధ్యక్షులు ఈ జయ బాబు ,కామ్రేడ్ సాంబయ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ భద్రత కట్టుదిట్టం

**సమస్యాత్మక కేంద్రాల్లో బందోబస్తు పెంచాలి**

**వరంగల్ డీసీపీ రాజమహేంద్ర నాయక్**

**వర్ధన్నపేట/04 ఫిబ్రవరి ప్రభాతవార్త**




వర్ధన్నపేటలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ వర్ధన్నపేట మున్సిపల్ కేంద్రంలో పర్యటించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూడటంలో భాగంగా ఆయన స్థానిక చెక్ పోస్టులను పోలింగ్ కేంద్రాలను స్వయంగా తనిఖీ చేశారు. చెక్ పోస్టుల వద్ద కఠిన నిఘా పెంచాలని మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించలని ఆదేశించారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం ఇతర ప్రలోభాల అక్రమ రవాణాపై డేగ కన్ను వేయాలని సూచించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ముఖ్యంగా గతలో కొన్ని పోలింగ్ కేంద్రాల్లో పలు సమస్యలు ఎదురైనవని అలాంటి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అట్టి సమస్యాత్మక కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటర్లు భయం లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేలా భద్రతా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాల నిఘా మరియు ఇతర మోలిక వసతులను ఏర్పాటు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎస్.ఐ సాయిబాబు, ఎస్.ఎస్.టి టీం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

అసమానతలకు, వివక్ష లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయదినోత్సవ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. బుధవారం తెలంగాణ సామజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని కాన్ఫెరెన్స్ హాల్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్. ఎల్. నరసింహారావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు. ముందుగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయదినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ సమాజంలోని



అన్నివర్గాలకు సమానత్వం, సాధికారత పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో వివక్షలు, అసమానతలు, వర్గాభేదలు లేకుండా చూడాలని, రాజ్యాంగంలోని హక్కులు, బాధ్యతలు అందరికి అందాలని, బలహీన వర్గాలకు సమాన అవకాశాలు ఇవ్వాలని, సామజికన్యాయం అణగారిన వర్గాలకు అందేలా జిల్లాలోని అన్నిశాఖల అధికారులు ఈ అంశంపై అందరికి అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్‌లో పనిచేసే హౌస్‌కీపింగ్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమర్, బెన్ షాలోమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సిబ్బంది హాజరయ్యారు.

# ఉత్సాహంగా జైన రమేష్ ప్రచార హోరు

**మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపు**

**జనగామ టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

జనగామ పట్టణంలోని 27వార్డులో బీఆర్ఎస్ ప్రచారం బుధవారం ఉత్సాహంగా కొనసాగింది. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైన రమేష్ తన గెలుపును కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై జైన రమేష్‌ను మెజార్టీ ఓట్లతో గెలిపించాలని వార్డుల్లోని పలు వీధులలో ఇంటింటా తిరుగుతూ



ఓటర్లను కలిసి నాయకులు, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పులను గుర్తుచేస్తూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైన రమేష్‌కు అవకాశం కల్పించాలని కోరారు. జైన రమేష్ మాట్లాడుతూ 27వ వార్డును అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో అభిమానులు పాల్గొని నినాదాలతో ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.

# ఉత్కృష్ట పతకాన్ని అందుకున్న డీసీపీ రాజమహేంద్రనాయక్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పోలీస్ విభాగంలో ఉత్తమసేవలు అందించినందుకు గాను కేంద్ర ప్రభుత్వం బెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ కు ప్రకటించిన ఉత్కృష్ట పతకాన్ని బుధవారం సీపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రీత్‌సింగ్ చేతుల మీదుగా డిసిపి రాజమహేంద్రనాయక్ అందుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డీసీపీకి అభినందనలు తెలియజేయడంతో పాటు విధినిర్వహణలో ప్రతిభ కనబరిచే అధికారులకు శాఖాపరమైన గుర్తింపుతోపాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు కూడా లభిస్తుందని సిపి





తెలియజేశారు. 2010 డీఎస్పీగా పోలీస్ శాఖలో చేరిన రాజమండ్రి నాయక్ నెల్లూరు జిల్లాతో, వరంగల్ సిసిఎస్, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో డిఎస్పీగా పనిచేసి 2017 అదనపు ఎస్పీగా భూపాలపల్లి, ఇంటెలిజెన్స్ పనిచేసి, 2021లో ఎస్పీ పదోన్నతి పొంది ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేశారు. ప్రస్తుతం సెంట్రల్‌జోన్ డీసీపీ ఎంతో సమర్ధవంతంగా పనిచేయడంమే కాకుండా తానుపని చేసిన సమయంలో ఎన్నోకీలక కేసులను పరిష్కరించడం డీసీపీ రాజమహేంద్ర నాయక్ కీలకంగా నిలిచారు. ఈ సందర్భంగా వెస్ట్‌జోన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది డీసీపీ అభినందనలు తెలిపారు..

# ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీచేరికలు

**బచ్చన్నపేట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :**

జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. బుధవారం సర్పంచ్‌లఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, మండలరైతు సమన్వయ సమితి అధ్యక్షులు చల్ల శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండలంలోని తమ్మడిపల్లి గ్రామానికి చెందిన పలువురు కీలకనాయకులు పార్టీలో చేరారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తమ్మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ మేకల రాజు, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు మట్టి రవి, కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి పాయ్యావుల రాజు, టీడీపీ సీనియర్ నాయకులు మధాగాని బిక్షపతి,



మండల యూత్ నాయకులు మేకల నరేష్ మరికొందరు కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని, పార్టీ బలోపేతానికి కృషి చేసే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంసాని సిద్ధారెడ్డి, నాయకులు ఎలికాల శ్రీనివాస్, బైరవని దామోదర్, దొమ్మట సంజీవులు, కరుణాకర్, కృష్ణారెడ్డి, బాలకృష్ణ, కోలకొండ రవి, రాము, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# దూసుకపోతున్న 23వ వార్డుకౌన్సిలర్ అభ్యర్థి బొమ్మిశెట్టి యాకయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 23వ వార్డు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బొమ్మిశెట్టి యాకయ్య బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ వార్డులో ఉన్న సమస్యలు తీరుస్తానని, వార్డు ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తానని అన్నారు. మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తానని అన్నారు.

# ప్రత్యేకపూజలతో పూర్తయిన కుంభాభిషేక మహోత్సవం



**జనగామ టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

శ్రీ రామలింగేశ్వర స్వామి పుష్కర ప్రయుక్త మహా కుంభాభిషేక మహోత్సవం సందర్భంగా ఐదవరోజు చివరి రోజు బుధవారం నాడు దేవాలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమం తోపాటు ఉదయం హోమము "మహా పూర్ణావతి", మధ్యాహ్నము "మహా కుంభాభిషేక మహోత్సవము", సాయంత్రము "శాంతి కళ్యాణ మహోత్సవం" తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ అప్పయ్య శాస్త్రి, కృష్ణమాచార్య సిద్ధాంతి వేద పండితులు, దేవాలయ పూజారి శివరాజ్, దేవస్థాన చైర్మన్ రామిని రాజేశ్వర్, ఉపాధ్యక్షులు మహంకాళి హరిశ్చంద గుప్తా, ప్రధాన కార్యదర్శి కోకల మల్లేశం, కోశాధికారి అయిత శ్రీనివాసులు, సభ్యులు ద్వారక దాస్ బజాజ్, పుల్లూరు శ్రీనివాస్, కాసం సురేష్, అల్లాడి మహేశ్వర్, అల్లాడి ప్రభాకర్, పెద్ది శ్రీనివాస్, టి.బాలాచారి, మారం శ్రీనివాస్, బచ్చు రమేష్, నాళ్ల మధు, మొగుళ్లపల్లి సిద్ధులు, బెల్లి శ్రీధర్ గుప్తా, దారం సోమయ్య తదిరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పులిగిల్ల అఖిల్ విరాళం



**బచ్చన్నపేట, ఫిబ్రవరి4 ప్రభాతవార్త :**

మండలంలోని రామచంద్రపురం గ్రామంలోని శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయ పునః నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పులిగిల్ల నీరజ–సుధాకర్ దంపతులు వారి కోడలు కుమారుడు పులిగిల్ల వైష్ణవి–అన్వేష్ దంపతులు, చిన్న కుమారుడు పులిగిల్ల అఖిల్ (డాక్టర్ )రామచంద్రాపురం గ్రామ శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి రూ.1లక్ష 116లు విరాళముగా అందించారు. ఈ కార్యక్రమంలో బక్కెర సిద్దయ్య, ఆముదాల మల్లారెడ్డి, చొప్పరి అంజయ్య, అముదాల మోహన్ రెడ్డి, పైస నాగరాజు, వేములవాడ నరేష్ పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి

**నల్లబెల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనుభవం అర్హత అంకితభావం గల ఉపాధ్యాయులచే నిర్వహిస్తున్న ప్రభుత్వ విద్యను విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను సర్కారు బడిలో చదువుకునే విధంగా ప్రోత్సహించాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ డివిజన్ మేనేజర్ వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులకు చదువుకో తెలంగాణ అనే కార్యక్రమంలో పాల్గొని మేనేజర్ మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదువుకొని సమాజంలోని ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. రాష్ట్రస్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతిభావంతులైన



విద్యార్థులకు శ్రీరాము లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నగదు పంపిణీ చేపట్టినట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి పబ రాష్ట్ర స్థాయిలో వచ్చిన విద్యార్థికి ఐదు లక్షల రూపాయలు రెండోస్థానం లో ఉన్న విద్యార్థికి 3 లక్షల రూపాయల తో పాటు ప్రతి జిల్లా స్థాయి మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు రెండు లక్షల చొప్పున 119 నియోజకవర్గస్థాయి విద్యార్థులకు లక్ష రూపాయలు రాష్ట్రంలోని 629 మండల స్థాయిలో ప్రథమ టాపర్లకు పదివేల రూపాయల పారితోషికాన్ని అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఇలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో కష్టపడి ఇష్టంగా చదువుకుని పోటీ తత్వంతో మండల జిల్లా రాష్ట్రస్థాయిలో నిలవాలని సూచించారు. అనంతరం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత. కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయ పాఠశాల ప్రత్యేక అధికారి ఏ సునీత నందిగామ ప్రభుత్వ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు తోపాటు శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ యాదండ్ల. రాజు. నల్లబెల్లి డి. ఓ. పెసర శ్రీను. బిడిఈ చరణ్ రాజ్ విజయ్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో జోరందుకున్న ప్రచారం

**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నర్సంపేట పట్టణంలో పార్టీల ప్రచారం జోరందుకుంది. ఈ నెల 3న నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో ఇంటింటా ప్రచారం ఊపందుకుంది. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్యనే పోటీ నెలకొని ఉండగా ఈ సారి బిజెపి సిపిఎం, సిపిఐ పార్టీలతో పాటు జనసేనా ఇతర పార్టీలు స్వతంత్ర్య అభ్యర్థులు సైతం బరిలో నిలిచారు. మొత్తం 30 వార్డులు ఉండగా 120మంది బరిలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున 30మంది, బీఆర్ఎస్ పార్టీ తరుపున 30మంది, బిజెపి పార్టీ తరుపున 30మంది, జనసేనా 2, సిపిఎం పార్టీ తరుపున 2తో పాటు, యంసిపిఐయు 6, బీసీఈఎఫ్ 1,బీఎస్ పార్టీ 2, ఇండిపెండుంట్లు 17, ఫార్వర్డ్ బ్లాక్ 1 బరిలో నిలిచారు. చైర్మన్ పదవి దక్కించుకోవాలంటే 16 వార్డులు దక్కించుకోవాల్సి ఉంది. ఇందుకోసం, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు పోటాపోటీలుగా ప్రచారాలు నిర్వహిస్తూ ఎత్తుకు పై ఎత్తు వేస్తు రాజకీయ పావులు కదుపుతున్నారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున చైర్మన్ పదవి కాంగ్రెస్‌కే



దక్కుతుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తుండగా ఈ సారి కూడా మున్సిపాలిటీపై గులాభి జెండా ఎగురవేస్తామని గులాభి నాయకులు బావిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధే ద్యేయంగా ముందుకు సాగుతూ పట్టణంలోని అన్ని వార్డులతో పాటు విలీన గ్రామాలలో కూడా రూ.85 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించి సీసీ రోడ్లు, డ్రైనేజి, పార్కుల అభివృద్ధి కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా రోడ్లన్ని అందంగా తయారు కావడంతో పట్టణ ప్రజలు ఎంతో సంబరపడుతున్నారు. రాభోయే మూడేళ్ల కాలంలో సైతం పట్టణాభివృద్ధి కోసం పాటుపడుతామని రోడ్ల అభివృద్ధితో పాటు డ్వాక్రా



మహిళలకు రుణాల మంజూరి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి నిరంతరం మంచినీటి సరఫరా ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని ప్రచారాలు చేపడుతుండగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాత్రం తన హయాంలో అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు విస్మరించింది. కాంగ్రెస్ పాలకులను ప్రజలు నమ్మరని ఎలాగైనా బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీని కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా బోని కొట్టాలని బిజెపి పార్టీ సైతం 30 వార్డులలో అభ్యర్థులను బరిలో నిలిపింది. ప్రధాన పార్టీలతో పాటు స్వాతంత్ర్య అభ్యర్థులు సైతం గెలుపుకోసం విస్తృతంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆదరించాలి

**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ నన్నపనేని నరేందర్ అన్నారు. బుధవారం నర్సంపేట మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కారు గుర్తు పైన పోటీ చేస్తున్నా మా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనుభవం అంకితభావం కలిగిన మా



పార్టీ అభ్యర్థులు ప్రజాసేవ చేయడానికి నర్సంపేట మున్సిపాలిటీ ప్రజల ఆశీర్వాదం కోరుతున్నామన్నారు. గత రెండు సంవత్సరాలుగా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభ్యర్థులు ఏలాంటి స్వభావంతో పనిచేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు,దయచేసి విజ్ఞతతో ప్రజలు తీర్పు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి నాకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే కెసిఆర్ ఆశీస్సులతో చరిత్రలో నిలిచిపోయే విధంగా రాష్ట్రస్థాయిలో నర్సంపేట అభివృద్ధిని ప్రగతి పథంలో ముందు ఉంచానన్నారు. అవినీతి అరాచక కాంగ్రెస్ పాలనను ఈ ఎన్నికలతో అంతమొందించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, పాల్గొన్నారు.

## నేడు గోదావరి జలాల విడుదల

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల**

**నల్లబెల్లి, జనవరి 4, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నేడు నల్లబెల్లి మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామ సమీపంలో ఉదయం 10 గంటలకు దేవాదుల పైపులైన్ ద్వారా వచ్చే గోదావరి జలాలను సాగునీటి కోసం చెరువులో కి నీటిని విడుదల చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తుందని ఆయన గుర్తు చేశారు. చివరి ఆయకట్టవ రకు సాగునీరు అందించ డమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంతో పాటు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లక్షమని ఆయన పేర్కొన్నారు






## విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలి



**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలని ఏసీపీ పున్నం రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చదువుకో తెలంగాణమిషన్ 10వ తరగతి కార్యక్రమంలో భాగంగా నర్సంపేట పట్టణ కేంద్రంలో ఏసీపీ పున్నం రవీందర్ రెడ్డి సమక్షంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమం చేస్తున్నారని,ప్రతి విద్యార్థి బాగా చదివి ఈ ప్రోత్సాహకాన్ని అందుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ యాదండ్ల రాజు మాట్లాడుతూ పేదరికం కారణంగా ప్రతిభ కలిగిన ఏ విద్యార్థి కూడా చదువు ఆపకూడదని, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుని ఉన్నత విద్య అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు చందర్,గాజు శివాజీ,మధుకర్,చరణ్,జకీర్ హుస్సేన్, విజయ్ రెడ్డి ,డి.ఓలు మరియు ఏజంట్స్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిస్తూ కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని బుధవారం అఖిలపక్ష కార్మిక సంఘాలైన బీఆర్‌టియు, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టియు, మాస్ లైన్ ఐఎఫ్‌టియు సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, కమిటీ కార్యద ర్శి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు సింగరకొండ మాధవ శంకర్‌లకు సమ్మె నోటీస్ ఇచ్చారు.బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు హమలీ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, ఏ ఐ టి యు సి సివిల్ సప్లై రాష్ట్ర నాయకులు గుంపెల్లి మునీశ్వర్, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ దేశంలో ఉన్న బడా కార్పోరేట్ శక్తులు దోపిడీ చేసుకోవడానికి కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయని సాకుతో కేంద్ర ప్రభుత్వంతో నిలకతుఅయి కార్మిక చట్టాల సవరణ చేయడం సరికాదని కార్మిక వర్గం ఒకటై ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరమండ్ల రవి, రాములు, జనార్ధ న్, ప్రసాద్, మల్లయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీసులో ఆధార్ సేవలు

**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**



నర్సంపేట పోస్టాఫీసులో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయబడి సేవలు అందించబడు తున్నాయని వరంగల్ పోస్టర్ సూపరిండెంట్ బి.రవికుమార్ అన్నారు. ఈ ఆధార్ కేంద్రాలలో కొత్త ఆధార్ నమోదు, ఉన్న ఆధార్ లో సవర ణలకు (ఫోటో ,బయోమెట్రిక్ , చిరునామా మా ర్పు, ఫోన్ నంబర్ లింక్) సంబందించిన సేవలు అందించబడుతున్నాయి. ఈ ఆధార్ కేంద్రాలలో 05 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా ఆధార్ నమోదు చేయబడును. ఉమ్మడి జిల్లాలలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధార్ సేవలను సులభంగా పొందాలని తెలిపారు.

# క్యాన్సర్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక**

**-కాటారంలో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ**

కాటారం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త




క్యాన్సర్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక పిలుపునిచ్చారు. బుధవారం కాటారం పిహెచ్‌సీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ఆసుపత్రి సిబ్బందిచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..క్యాన్సర్ అనేది శరీరంలో అసాధారణ కణాల అనియంత్రిత పెరుగుదల వల్ల వచ్చే ప్రాణాంతక వ్యాధి అని అన్నారు. పొగాకు వాడకం, అపరిశుభ్రమైన ఆహారపు అలవాట్లు, అధిక శరీర బరువు, యువీ కిరణాలకు గురికావడం వంటి కారణాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయని అన్నారు. సరైన జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చని అన్నారు. శరీరంలో గడ్డలు, అకస్మాత్తు బరువు తగ్గడం, దీర్ఘకాలిక దగ్గు వంటి అసాధారణ మార్పులు గమనించినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం ముఖ్యమన్నారు. ప్రారంభ దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక, హెల్త్ అసిస్టెంట్ టి.సమ్మయ్య, మహిళా హెల్త్ అసిస్టెంట్లు శ్యామల, కె.శ్యామల, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, రమ, పద్మ, స్వరూపారాణి, రుక్సానా, సమ్మక్కతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.






## సమాజంలో ప్రతి వర్గానికి సమాన అవకాశాలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

రేగొండ జనవరి 04 ప్రభాతవార్త :



సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బలహీన వర్గాలు, దివ్యాంగులు, వెనుకబడిన తరగతుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని తెలిపారు. పేద బలుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేపడుతుందని అన్నారు. సామాజిక న్యాయం ద్వారా సన్మానత్వం, సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి పౌరుడు చట్టపరమైన హక్కుల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వివక్షకు తావు లేకుండా సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహితంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం సామాజిక న్యాయం పట్టింపు పై విద్యార్థులకు ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, సహాయ బీసీ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, తాసిల్దార్ శ్వేతా రావు, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, డిసిఐ స్వప్న, ప్రిన్సిపల్ అపర్ణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమాలను పాటించాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త




మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి సూచించారు బుధవారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూరెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పురపాలక సంఘం, భూపాలపల్లి కార్యాలయానికి 30 వార్డులకు గాను 107 మంది అభ్యర్థులు ఎన్నికలలో నిలుచుంటున్నారు, వారికి ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్రం సూచనలు ప్రకారంగా వారికి పురపాలక సంఘ కార్యాలయం, భూపాలపల్లి యందు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని వారికి ఎన్నికల నియమావళిని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్నికలలో వార్డు సభ్యునిగా పోటీ చేయు అభ్యర్థికి ఎన్నికల నియమావళి ప్రకారంగా ఖర్చులు, ర్యాలీలు, లౌడ్ స్పీకర్ పర్మిషన్, మరియు వాహన పర్మిషన్లు తీసుకోని విధానం మరియు వాడుక విధానం గురించి వివరించడం జరిగినది. ఈ సమావేశంలో డిఎస్పి సంపత్ రావు, సిఐ నరేష్, నోడల్ ఆఫీసర్ నాగ వైష్ణవి, జిల్లా అబ్జర్వర్ నరేష్ , అడిషనల్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సుకుమార్, మున్సిపల్ కమిషనర్ జోన, ఎంపీడీవో తరుణ్ ప్రసాద్ పాల్గొనడం జరిగినది.

## 5వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ 5వవార్డు లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యాలయ ప్రారంభం అనంతరం 5వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కట్ల పూర్ణ చందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ఇన్‌చార్జ్‌లు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బంగారు పతకాన్ని సాధించిన కండక్టర్ కొమ్ముల సాగర్

**ప్రశంసలు కురిపించిన పరకాల డిపో మేనేజర్ రాంప్రసాద్.**

చిట్యాల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ;



పరకాల ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా పనిచేస్తున్న కొమ్ముల సాగర్ రాజస్థాన్ లోని అజ్మీర్ లో జరిగిన నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో డిస్కస్ త్రో ఈవెంట్ లో బంగారు పతకాని సాధించి, తెలంగాణ ఆర్టీసీ ని దేశవ్యాప్తంగా చాటారు. గతంలో ఆల్ ఇండియా లేవల్ లో జరిగిన పోటీలలో పాల్గొని తెలంగాణ ఆర్టీసీ ఖ్యాతిని చాటారు. ఇటీవల రాజస్థాన్ లోని అజ్మీర్ లో జరిగిన నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పరకాల డిపో నుండి ప్రాతినిధ్యం వహించిన కండక్టర్ కొమ్ముల సాగర్ డిస్కస్ త్రో ఈవెంట్ లో పాల్గొని తన క్రీడా నైపుణ్యంతో బంగారు పతకాన్ని సాధించారు. ఈ మేరకు ఆర్టీసీ పరకాల డిపో నుండి క్రీడల్లో పాల్గొని అత్యంత క్రీడా స్ఫూర్తిని కనబరిచి బంగారు పతకాన్ని సాధించిన కండక్టర్ కొమ్ముల సాగర్ ను డిపో మేనేజర్ రాంప్రసాద్, తెలంగాణ ఆర్టీసీ యూనియన్ నాయకులు బంగారు పతకాన్ని సాధించిన కొమ్ముల సాగర్ ను అభినందనలతో ముంచెత్తారు. తన క్రీడా స్ఫూర్తిని చాటుకునేందుకు అవకాశం కల్పించిన ఆర్టీసీ డిపో మేనేజర్ రాంప్రసాద్ కు సాగర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సియం కప్ మండల స్థాయి క్రీడలు ప్రారంభం

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 04, ప్రభాత వార్త:

మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కప్ జెడ్ పి హెచ్ యస్ మొగుళ్లపల్లి పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలకు మండలంలోని నాలుగు క్లస్టర్లు మొగుళ్లపల్లి, ఇస్సిపేట , వేములపల్లి మెట్లపల్లి నుండి క్రీడాకారులు మండల స్థాయి ఆటల పోటీలకు పాల్గొనుటకు హాజరైనారు. గెలిచినా క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేసారు. సర్పంచ్ మొగుళ్లపల్లి గారు ,రఫీ వైస్ చైర్మన్ మార్కెట్ కమిటీ గారు, తాసిల్దార్ జాలి సునిత, యంపిడిఓ జి సురేందర్ , యం పి ఓ సుభాష్ చంద్ర బోస్, , సబ్ ఇన్స్పెక్టర్ బి అశోక్, యం.ఈ.ఓ కుమారస్వామి, రాజయ్య పి.డి మరియు ఇతర 6 గురు పిఈటి లు ప్రధాన ఉపాధ్యాయులు హాజరైనారు.



## తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తహసిల్దార్ పై కేసు నమోదు చేయాలి

**జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసిన దళిత సంఘం నాయకులు**

రేగొండ జనవరి 04 ప్రభాతవార్త

తప్పుడు కూడా ధ్రువీకరణ పత్రాన్ని అందజేసిన రేగొండ తాసిల్దార్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని రేగొండ గ్రామానికి చెందిన దళిత సంఘం నాయకులు బుధవారం జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ కు ఫిర్యాదు చేశారు. రేగొండ గ్రామానికి వలస వచ్చిన బీసీ ఉప కులానికి చెందిన వ్యక్తికి గోసంగి ఎస్సీ కుల సర్టిఫికెట్ ఇచ్చిన తాసిల్దార్ పై కేసు నమోదు చేయాలని దళిత సంఘం నాయకులు మైన రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఉద్దేశపూర్వకంగా దళితులను మోసం చేసి బీసీ అయినప్పటికీ ఎస్సీ సర్టిఫికెట్ తీసుకొని సర్పంచ్ గా పోటీ చేసిన మోనికపై క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాటారం మండలానికి చెందిన గుండ్రాతి పల్లె గ్రామానికి చెందిన ఓసి వ్యక్తి అయినప్పటికీ రేగొండ తాసిల్దార్ బీసీ కుల సర్టిఫికెట్ ఇచ్చి బీసీలకు అన్యాయం చేసిన దాని అన్నారు. డబ్బులు తీసుకొని ఎవరికి ఏ సర్టిఫికెట్ కావాలన్నా తాసిల్దార్ ఇస్తుందని ఆరోపించారు. వెంటనే తాసిల్దార్ శ్వేతారావు పై, రేగొండ సర్పంచ్ మోనికపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేగొండ మాదిగ సంఘం నాయకులు గజ్జల పైడయ్య, కోలేపాక బిక్షపతి, గడ్డం సుధాకర్, మైన సంజీవ్, మైన బాబు తదితరులు పాల్గొన్నారు.



# బయ్యారంలో పంచాయతీ కార్యదర్శుల డిజిటల్ సంతకం కీ మాయం

**-ఆలస్యంగా వెలుగులోకి**

**-కేసు నమోదు చేసిన ఎస్సై తిరుపతి**

బయ్యారం,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:

బయ్యారం మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో ఈసేవ నుండి పంచాయతీ కార్యదర్శుల జనన, మరణ ధృవీకరణ ప్రతాల జారీ కోసం ఉపయోగించే డిజిటల్ సంతకం కి దుర్వినియోగంపై ఆలస్యంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఇర్సులాపురం, నామాలపాడు, బాల్యాతండా, కొత్తగూడెం పంచాయతీ కార్యదర్శుల డిజిటల్ సంతకం కీ గత సంవత్సరం2025లో నవంబర్, డిసెంబర్ మాసంలో కార్యదర్శుల సంతకం కీ జారీ కాకపోవడంతో డిజిటల్ కీ కోసం నలుగురు దరఖాస్తు చేసుకోగా కొత్త డిజిటల్ కి వచ్చేలోపే కార్యదర్శులకు సంబంధం లేకుండా ఆయా పంచాయతీ కార్యాలయాల్లో పాత డిజిటల్ కీతో గుర్తుతెలియని వ్యక్తులు డిజిటల్ కీ దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. మాయం అయిన డిజిటల్ కీతో నాలుగు పంచాయతీలలో జనన, మరణ, ఇతర ధృవీకరణ ప్రతాలు అనేకం జారీ అయినట్లు మండలంలో గుసగుసలు వినబడుతున్నాయి. డిజిటల్ సిగ్నేచర్ కి ని జాగ్రత్తపరచకపోవడం వలనే పాత డిజిటల్ కి ని కొంతమంది వ్యక్తులు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఎంపివో చంద్రమోహన్ సంబంధిత జిల్లా డిఎల్‌పిఓ, డిపిఓ సమాచారం ఇచ్చి జిల్లా అధికారుల ఆదేశానుసారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీనిపై ఎస్సై తిరుపతిని వివరణ కోరగా నాలుగు పంచాయతీ కార్యదర్శుల కి మిస్సింగ్‌పై ఎంపిఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కొత్తపేట యూత్ కాంగ్రెస్ నూతన గ్రామకమిటీ ఎన్నిక

బయ్యారం,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:



కొత్తపేట యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని బుధవారం మండలపార్టీ అధ్యక్షుడు మండా నాగరాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ గ్రామ అధ్యక్షులుగా వడ్డే ఉదయ్, ఉపాధ్యక్షులుగా పెనుగొండ నరేష్, గుగులోతు మహేష్, దారం సాంబశివరావు, కార్యదర్శులుగా పుల్లూరి ప్రశాంత్, పరిటాల సురేష్, నీలం మురళిలను ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో గంధంపల్లి,కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్, పార్టీ సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి, వార్డు సభ్యులు చల్లా సరేష్, పసుపులేటి సతీష్, స్రవంతి, తిప్పారపు మదన్, నాగమ్మ, బాలరాజు, వెంకన్న, బోడ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల దృష్ట్యా రౌడీషీటర్ల బైండోవర్

మహబూబాబాద్ క్రైమ్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:

త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు, డీఎస్పి తిరుపతిరావు సూచనల మేరకు బుధవారం తహశీల్దారు సమక్షంలో 20మంది రౌడీషీటర్లను బైండోవర్ చేసినట్లు టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు భయం లేకుండా స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండాలనే షరతులతో ఎమ్మార్వో నుండి షరిటీ తీసుకొని సెల్ఫ్ షూరిటీపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సైలు అరుణ్‌కుమార్, ప్రశాంత్‌బాబు, షాకీర్, మౌనిక, అలీంహుస్సేన్, సూరయ్య, బ్లూకోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# గుర్రం కళ్యాణ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని లోటు

**-బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుమన్‌రెడ్డి**

బయ్యారం,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు గుర్రం అన్నపూర్ణ కుమారుడు గుర్రం కళ్యాణ్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. బుధవారం కళ్యాణ్ దశదిన కర్మల సందర్భంగా బయ్యారం మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్‌రెడ్డి ఆధ్వర్యంలో వెనిగళ్ల ప్రజా కళ్యాణ మండపంలో గుర్రం అన్నపూర్ణ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుని కర్మలను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించి ప్రతి ఒక్కరికి మృతుని జ్ఞాపకార్థం జ్ఞాపికలను అదజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అన్నపూర్ణ, శ్రీనివాస్, కూతురు కల్పన మృతుని ఫోటో వద్ద అశృనివాళులు అర్పించారు. ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడు వెంకట్రావు, ఇంద్రారెడ్డి, ఇతర నాయకులు తుమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన అవసరం

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:



యువత విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ అసిస్టెంట్ లీగల్ ఎయిర్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్‌కృష్ణ అన్నారు. బుధవారం సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కంబాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడుతూ మనిషి పుట్టుక నుండి చనిపోయే దాకా ప్రతి దశ చట్టంతో ఇమిడి ఉంటుందని తప్పనిసరిగా చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఉచిత న్యాయసేవల చట్టం, బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ తదితర విషయాలను వివరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన లఘుచిత్రాలు, రక్షణ, స్ఫూర్తిలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉప్పలయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికలు అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:



ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో బాలికలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని షీ టీం ఎస్సై సునంద అన్నారు. మహబూబాబాద్ ఎస్పి డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు బుధవారం షీ టీం ఆధ్వర్యంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం విధులు, భరోసా సెంటర్ సేవలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా భద్రత వంటి అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930, అత్యవసర నెంబర్లు 100, 112 వినియోగంపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో షీ టీం వాట్సప్ నెంబర్ 8712656935 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ బత్తుల విజయకుమారి, అధ్యాపక బృందం, షీటీం సిబ్బంది, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

బయ్యారం,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:



క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకుపల్లి నరేందర్ అన్నారు. బయ్యారం మండలంలోని కొత్తపేట పంచాయతీలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ ప్రవీణ్‌నాయక్, మండల అధ్యక్షుడు నాగరాజు లతో కలసి టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజం అన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యం పెరుగుతుందని తెలిపారు.

# మున్నేరు, పాలేరు లింక్ కెనాల్ జీవో 98ని రద్దుచేయాలి

గార్ల, ఫిబ్రవరి4,ప్రభాతవార్త:



మున్నేరు, పాలేరు లింక్ కెనాల ఏర్పాటును విరమించుకొని జీవో 98ని రద్దు చేయాలని జలసాధన కమిటీ కన్వీనర్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ కోరారు. బుధవారం మండలకేంద్రంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1076అయినా పాత మున్నేరు ప్రాజెక్టుని నిర్మాణం చేసిన నాలుగు, ఐదు మండలాలకు సస్యశ్యామలంగా నీరు అందజేయాలన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన గార్ల మండల రైతాంగానికి, ప్రజలకు నీటి సౌకర్యం కల్పించాలన్నారు. జల దోపిడి నశించాలని డిమాండ్ చేశారు. జీవో 98 రద్దు అయ్యేవరకు దశలవారి ఉద్యమాలు చేపడుతామన్నారు. గౌని ఐలయ్య, కందునూరి శ్రీనివాస్, జడ సత్యనారాయణ, కట్టెబోయిన శ్రీనివాస్, లాయర్ విశ్వ, శక్రునాయక్, మురళి, హరి, వెంకన్న, సత్యం, వెంకన్న, ఈశ్వర్‌లింగం, రాధాకృష్ణ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# నూతన యూరియా యాప్‌పై రైతులకు అవగాహన

బయ్యారం,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏజెన్సీ గ్రామాలైన సాంబతండా, మిర్యాలపెంట, లక్ష్మీపురం, కంబాలపల్లి, వందివంపుల గ్రామాలలో విస్తృతంగా రైతులు, గ్రామీణ యువతకు, మహిళలకు నూతన యూరియా యాప్ వినియోగంపై మండల ఏవో బుధవారం అవగాహన కల్పించారు. బుకింగ్ ప్రక్రియ, యాప్ ఉపయోగ విధానం, నమోదు ప్రక్రియ ఇతర అంశాలను ప్రదర్శిస్తూ శిక్షణ ఇచ్చారు. లక్ష్మీపురం విక్రయ కేంద్రంలో నూతన విధానం ద్వారా యూరియా సరఫరా విధానాన్ని పరిశీలించారు. మొబైల్ నంబర్ లింక్ లేకపోతే ఏఈవో వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పట్టాలేని రైతులు తప్పనిసరిగా ఏఈవో వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి అవసరం ఉన్నా సంబంధిత ఏఈవోలను సంప్రదించాలన్నారు. కంబాలపల్లి, మిర్యాలపెంట గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## చిన్న నాగారంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు7 నుండి పోటీలు ప్రారంభం

ఇనుగుర్తి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న నాగారం గ్రామంలో ఈ నెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ పోటీలకు సంబంధించిన కర పత్రాలను బుధవారం గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో నిర్వాహకులు ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం కరపత్రాల ఆవిష్కరణ



సందర్భంగా నిర్వాహక కమిటీ సభ్యులు, అతిథులు మాట్లాడుతూ.. చిన్న నాగారం గ్రామ ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద ఈనెల 7 నుండి 9 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పురుషుల విభాగంలో కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుండి ఉత్సాహవంతులైన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడాకారులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, క్రమశిక్షణతో ఆడి క్రీడా స్ఫూర్తిని చాటాలని వారు పిలుపునిచ్చారు. పోటీలో పాల్గొనాలనుకునే క్రీడాకారులు వారి జట్ల పేర్లను నమోదు చేసుకోవడానికి ఇంచార్జి బైరు వెంకన్న సెల్ నంబర్ 9951246071 కు కాల్ చేసి పేర్లను ఇవ్వాలని సూచించారు. ఎంట్రీ ఫీజు 500 రూపాయలుగా నిర్ణయించినట్లు నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెడుపాక సుజాత యాకన్న, ఉపసర్పంచ్ తుమ్మనపల్లి సతీష్, వార్డు సభ్యులు బైరు వెంకటేశ్వర్లు, బైరు వినయ్, మువింగంటి సరిత, చెడుపాక సురేష్, నిర్వహణ ఇంచార్జులు చెడుపాక వెంకన్న, రమేష్, చిన్న వెంకన్న గ్రామ పెద్దలు, యువకులు క్రీడాభిమానులు పాల్గొన్నారు

## యువత వ్యాపార రంగంలో రాణించాలి

### ఎస్సై గంగారపు కరుణాకర్

ఇనుగుర్తి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన శివినాయక బిర్యానీ పాయింట్‌ని ని ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్సై గంగారపు కరుణాకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..యువత వ్యాపార రంగంలోనూ రాణించాలి, స్థానిక యువకులు ఉద్యోగాల వేటతో పాటూ.. అవకాశం ఉన్నవారు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేస్తూ, ప్రజలకు అందుబాటులో ఇలాంటి నాణ్యమైన ఆహార కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హోటల్ నిర్వాహకులు కేవలం లాభాపేక్షతోనే కాకుండా, ప్రజల ఆరోగ్యానికి



ప్రాధాన్యతనిస్తూ పరిశుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలి. కొత్తగా ప్రారంభించిన ఈ వినాయక బిర్యానీ పాయింట్ దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం హోటల్ నిర్వాహకులు మాట్లాడుతూ.. తమ వద్ద సరసమైన ధరలకే నాణ్యమైన బిర్యానీ లభిస్తుందని, కస్టమర్ల సంతృప్తే తమ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చీన్య తండ సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్, ఇనుగుర్తి ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి, అయ్యగారిపల్లి మాజీ సర్పంచ్ మామిడి శోభన్, చీన్యతండా ఉప సర్పంచ్ కవిత సురేందర్, పప్పుల వెంకన్న108, ఎలమద్రి ప్రభాకర్, కాదునూరి సతీష్, మదన ప్రశాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సామాజిక వివక్షతను ప్రశ్నించడమే విద్యార్థుల కర్తవ్యం

### - రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

నేడు భారతీయ సమాజంలో పాతుకుపోయిన సామాజిక వివక్షను ప్రశ్నిస్తూ, దళిత జాతులను జాగృతం చేయడమే యూనివర్సిటీ విద్యార్థుల కర్తవ్యం అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. బుధవారం కేయూ బీసీ సెల్‌డైరెక్టర్ డా.బి.సతీష్ అధ్యక్షతన రాజనీతి శాస్త్రం




సెమినార్‌హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మొదటి "తెలంగాణ సామాజిక న్యాయదినోత్సవం ను నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య వి.రామచంద్రం హాజరైహాజరై మాట్లాడుతూ నేడు మనం "తెలంగాణ సామాజిక న్యాయదినోత్సవం" జరుపుకో వటానికి అనేకమంది తమజీవితాలను త్యాగం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా విచ్చేసిన పరీక్షల నియంత్రణ అధికారి ప్రో. కట్ల రాజేందర్ మాట్లాడుతూ సమాజంలో సగానికి పైగా ఉన్న దళిత,బడుగు బలహీన వర్గాల ప్రజలకి రాజ్యాంగం కల్పించిన హక్కులను వివక్షత లేకుండా ప్రభుత్వాలు వాటిని అమలు చేయడమే నిజమైన సామాజిక న్యాయ దినోత్సవం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.చిర్రరాజు, డా.ఎస్.వెంకటయ్య, డా.లింగయ్య, బిసి టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా.గడ్డం కృష్ణ, డా.సదాశివ్, టీ.వెంకటేష్ డా.సాదు రాజేష్, డా. వెంకట్ గోపీనాథ్‌తోపాటు పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూలో సైక్లింగ్ ఎంపికలు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఆదిలాబాద్ ఖమ్మం వరంగల్‌లో వివిధ కళాశాలలోని విద్యార్థులకు బుధవారం ఉదయం 6గంటలకు సైక్లింగ్ రేస్ పోటీలను కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం జెండా ఊపి ప్రారంభించారని యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు మహారాష్ట్ర ఎంజీఎం యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సైక్లింగ్ రోడ్‌రేస్ పాల్గొంటారని ప్రొఫెసర్ వెంకయ్య తెలిపారు. ఈ ఎంపికలో అధ్యాపకులు సోమన్, రమేష్, ఎస్.కిరణ్ గౌడ్, ఆంజనేయులు, కుమారస్వామి సుమన్ పాల్గొన్నారు.



## రాముతండాలో నర్సరీ ప్రారంభం

ఇనుగుర్తి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

మండలంలో నూతనంగా ఏర్పడిన రాముతండా గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. బుధవారం సర్పంచ్ భూక్యా మీటు నాయక్ ఆధ్వర్యంలో నర్సరీని ఘనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని హరితవనంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ధరావత్ హీర్యు, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ ధారావత్ నరసింహ, పంచాయతీ సెక్రటరీ వాణి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, మేట్ వెంకన్న, జరుపుల చందు, జరుపుల భాస్కర్, బానోతు రవి, గుగులోత్ రోజా, బానోతు వీరన్న, భూక్యా దాస్యు, బానోతు మంగమ్మ, బానోతు ప్రమిల తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## చెర్వుకు నీటిని రక్షించడంలో అధికారులు నిర్లక్ష్యం :

### మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాధవి

నెల్లికుదురు,జనవరి 4, ప్రభాతవార్త

పడమటి చెర్వుకు నీటిని రక్షించడంలో రెవిన్యు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాధవి ఆరోపించారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...రైతులు పడమటి చెర్వు నీటితో వానాకాలం పంటలు పండించుకుని,ప్రస్తుతం ఎండాకాలం రీత్య యాసంగి పంటకు ఈ చెరువు నీరుపై ఆదారపడి కొద్దిగా 20నుండి25 ఎకరాల వరకు రైతులు వరి సాగు చేసుకుంటున్నారన్నారు.ఇదేమి పట్టనట్లుగా చెరువులో నీరు ఖాళీచేసి చెర్వు శిఖంలో సాగు చేసుకోవాలని కొంతమంది చూస్తున్నారన్నారు.ఈ క్రమంలో చెరువు నీటిని తీయడానికి రాత్రికి రాత్రి కొంతమంది తూములు తీస్తున్నారని,చెరువులో నీరు ఖాళీఐతే చెరువుపై ఆదారపడ్డ రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు? ఈ విషయాన్ని గ్రామ అధికారికి తెలిపినా ప్రయోజం లేదన్నారు.ఇప్పటికైన రెవిన్యు అధికారులు చెరువుపై దృష్టిపెట్టి చెరువు నీటిని వృదాచేస్తున్న వారిపై చర్యలు తీసుకుని,పంటలు వేసుకున్న రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని,భూగర్భ జలాలు ఇంకిపోకుండా రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## రైతులకు కావలసిన యూరియా అందిస్తాం

### ఏవో వినయ్ కుమార్

నరసింహుల పేట ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రైతు పంటలకు కావలసిన యూరినను ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులకు అందిస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు. బుధవారం రైతు వేదిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమ దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎలాంటి యూరియా కొరత లేకుండా యాప్ ద్వారా రైతు పంటలకు కావలసిన అందిస్తుందని దీని ద్వారా రైతులు కావలసిన యూరియా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎక్కడ స్టాక్ ఉంటే అక్కడ యూరియా తీసుకునే అవకాశం ఉంది కావున రైతులు ఎవరు కూడా యూరియా కోసం ఆందోళన చెందినా అవసరం లేదని రైతులకు భరోసా కల్పించారు.



## ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తాసిల్దార్ రమేష్ బాబు

నరసింహుల పేట ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండలంలోని ఆకేరు వాగు ప్రాంతమైన జయపురం అక్కిరాల కౌసల్య దేవి పల్లి ముంగిమడుగు రామన్నగూడెం గ్రామాల నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని తాసిల్దార్ రమేష్ బాబు అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఎవరైనా ఇసుకను తీసుకువెళ్లాలంటే తప్పనిసరిగా సంబంధిత పర్మిషన్లు ఉండాలని దీంతోపాటు ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ఇచ్చే డబల్ బెడ్ రూమ్ గృహాలకు ప్రభుత్వం ఏమైనా ధర కంటే అధిక ధరలకు లబ్ధిదారులకు ఇసుకను విక్రయిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# జాతరల్లో తిరుగువారం వేడుకలు

*గూడూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*

మండలంలోని మచ్చర్ల అడువుల్లో గల వట్టెవాగు, ఏపూరు శివారు పాకాలవాగు ఒడ్డున ఉన్న గబ్బిలాలమడుగు సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణాల్లో బుధవారం తిరుగువారం వేడుకలను నిర్వహించారు. గత నెల



28 నుండి నాలుగు రోజుల పాటు ఈ రెండు ప్రాంతాల్లో సమ్మక్క, సారలమ్మ మహాజాతర నిర్వహించిన విశయం తెలిసిందే. జాతర సాంప్రదాయం ప్రకారం గుడిమెలుగుడు వేడుకతో ఈ మహాజాతర ప్రారంభమై తిరుగువారం వేడుకతో ముగుస్తుంది. అంతవరకు దీక్షలో ఉన్న పూజారులు తమ దీక్షలను విరమిస్తారు. ఈ క్రమంలో బుధవారం వట్టెవాగు, గబ్బిలాలమడుగు జాతర ప్రాంగణాల్లో తిరుగువారం ఉత్సవం సందర్భంగా తల్లులకు బోనాలు సమర్పించారు. వట్టెవాగు జాతర వద్ద అక్కడే బోనాలు తయారు చేసి సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజులు, నాగులమ్మ, పగిడిద్దరాజు, జంపన్న గద్దెల వద్ద పూజారులు, వడ్డెలు వాటిని దేవతలకు సమర్పించారు. అదేవిధంగా గబ్బిలాలమడుగు జాతర ప్రాంగణానికి బొల్లెపెల్లి, మచ్చర్ల, దామరవంచ, బ్రాహ్మణపల్లి గ్రామాల నుండి మహిళా భక్తులు బోనాలతో తరలివచ్చి తల్లులకు సమర్పించారు. ఈ వేడుకతో బుధవారం మరోమారు జాతర ప్రాంగణాల్లో సందడి నెలకొంది.

# ఉపాధ్యాయురాలికి పిహెచ్‌డి

*గూడూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*

గూడూరు బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న అలువాల శ్రీలత పిహెచ్‌డి అవార్డుకు ఎంపికయ్యారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఆమె ఈ పిహెచ్‌డి డిగ్రీ అందుకోనున్నారు. ఉపాధ్యాయురాలు శ్రీలత 'సోమంచి శ్రీదేవి రచనలు-సమగ్ర పరిశీలన' అనే అంశంపై తన సిద్ధాంత గ్రంథాన్ని (థీసిస్) విశ్వవిద్యాలయానికి అందజేయగా స్కూల్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ తెలుగు విభాగం నుండి పిహెచ్‌డి పట్టా పొందేందుకు అర్హత సాధించారు. కాగా శ్రీలత పిహెచ్‌డికి ఎంపికవడం పట్ల తోటి ఉపాధ్యాయులతో పాటు బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.



# వట్టెవాగు జాతర హుండీల లెక్కింపు

*గూడూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*

మండలంలోని వట్టెవాగు సమ్మక్క, సారలమ్మ జాతర ప్రాంగణంలో బుధవారం హుండీల లెక్కింపు చేపట్టారు. గత నెల 28 నుండి నాలుగు రోజుల పాటు వనదేవతల మహాజాతర జరగగా గద్దెల ప్రాంగణంలో 16 హుండీలను నిర్వాహకులు ఏర్పాటు చేసారు. తల్లులను దర్శించుకున్న భక్తులు బెల్లం, టెంకాయలు గద్దెల వద్ద సమర్పించి కానుకలను హుండీలో సమర్పించుకున్నారు. కాగా బుధవారం తిరుగుబోనం పండుగ సందర్భంగా నిర్వాహకులు హుండీల లెక్కింపు నిర్వహించారు. హుండీల ద్వారా రూ. 5.75 లక్షల ఆదాయం లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. హుండీల లెక్కింపులో దుబాయి దేశానికి చెందిన ఒక ధిరమ్ (బిళ్ల) కూడా బయట పడడం ప్రత్యేకతను సంతరించుకుంది.



# చెరువులో మట్టి తోడేస్తున్నారు

*గూడూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*

తమ అవసరాలకు చెరువులో మట్టిని అక్రమగా తోడి వాడుతున్నారు. వారం రోజులుగా ఈ వ్యవహారం కొనసాగుతున్నా పట్టించుకున్న వారు లేరని పలువురు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారి పక్కనే బ్రాహ్మణపల్లి



సమీపంలో ఇప్పలకుంట నుండి జెసిబిల సహాయంతో మట్టి తోడి ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. ముప్పయి సంవత్సరాల క్రితం ఐటిడిఎ ఐఫాడ్ నిధులతో ఈ ఇప్పలకుంటను నిర్మించారు. కాగా ఇటీవల రోడ్ల కోసమని, ఇళ్ల వద్ద చదును చేసుకోవడానికని మొరం పేరుతో ఇప్పలకుంటను జెసిబిలతో తోడేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా పెద్ద బొందలాగా మారిపోయింది. మట్టి, మొరం కోసం ఇలా చెరువులు, కుంటల్లో యంత్రాలు పెట్టి తోడేస్తున్న సంఘటనలు తరచుగా ఉంటున్నా అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో అది నిత్యకృత్యంగా మారిపోయింది.

# బిఆర్ఎస్ నాయకుడికి నివాళులు

*గూడూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*

పట్టణంలోని చిట్యాలగడ్డ ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు



బొంత రాములు ఇటీవల మృతి చెందగా బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆయనకు నివాళులర్పించారు. ఆ పార్టీ నాయకులు పలువురు బొంతరాములు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్ర పటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. పలువురు బిఆర్ఎస్ నాయకుల సహకారంతో ఆయన దశదిన కర్మ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ జలగం సంపత్‌రావు, కార్యదర్శి నూకల సురేందర్‌తో పాటు పలువురు ఆ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సైక్లింగ్ పోటీలకు నీలి రాకేష్ ఎంపిక

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీలో బుధవారం జరిగిన ఇంటర్ కాలేజియేట్ సైక్లింగ్ పోటీల్లో భీమారంలోని శ్రీ అరుణోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థి నీలి రాకేష్ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి యూనివర్సిటీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం హర్షంవ్యక్తం చేస్తూ రాకేష్‌ను ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో చైర్మన్ గుంటుక అరుణ, కారస్పాండెంట్లు కిరణ్ కుమార్, విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ రాజు, లక్ష్మణ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.







# మున్సిపాలిటీ బరిలో మాజీ సర్పంచులు ఎంపీటీసీలు

*కేసముద్రం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*

కేసముద్రం మునిసిపాలిటీ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్లు గా చాలావరకు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పోటీలకు సిద్ధమయ్యారు. కేసముద్రం స్టేషన్, విలేజ్, అమీనాపురం, దన్న సరి, సబ్ స్టేషన్ తండా, గ్రామాలను



విలీనం చేసి కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ చేపట్టడం తో ఒక్కసారిగా వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు ఎన్నికల బరిలో నిలిచేందుకు సంసిద్ధమయ్యారు. కేసముద్రం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పదవి ఎస్టి మహిళలకు కేటాయించడంతో అటు అధికార కాంగ్రెస్ ఇటు ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీ నేతలు మాజీ ప్రజా ప్రతినిధులు ఎన్నికల్లో పోటీ పడుతున్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో 16 వార్డులకు ఎన్నికలు జరుగుతుండగా కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్, ఎం సి పి ఐ యు తదితర పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 58 మంది పోటీ పడుతున్నారు. ఇందులో సర్పంచులుగా గ్రామాన్ని ఐదేళ్లపాటు పరిపాలించిన వారు ఇప్పుడు వార్డు కౌన్సిలర్ గా ఎన్నికల బరిలో దిగడం విశేషంగా మారింది. దీనితో విజయం ఎవరిని వరిస్తుందోనన్న ఆసక్తి సర్వత్ర నెలకొని ఉంది.

# గడువు తీరని ప్రభుత్వ మెడిసిన్ పడవేత

*గూడూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త*

ఇంకా గడువు తీరని మెడిసిన్‌ను బయట పడవేసి ఆ తర్వాత మళ్లీ వాటిని తీసి భధ్రపరచిన సంఘటన గూడూరులో జరిగింది. పట్టణంలోని అంగడి ప్రాంతంలో ఉన్న అంగన్వాడీ భవనం ముందు బహిరంగ ప్రదేశంలో పలు రకాల మెడిసిన్ కుప్పగా పడేసారు. ఇవి ఎప్రిల్ 2027 వరకు వ్యాలిడిటీ ఉన్నాయి. ఈ విషయం 'వార్త' వాట్సాప్ గ్రూపు ద్వారా బయటకు రావడంతో అటు ఐసిడిఎస్ అధికారులు, ఇటు పిహెచ్‌సి అధికారులు అప్రమత్తమై ఆ మందులను పరిశీలించారు. అయితే అవి ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేయాల్సిన మందులుగా గుర్తించారు. వెంటనే ఐసిడిఎస్ సిబ్బంది వాటిని తీసి మళ్లీ కార్యాలయంలో భధ్రపరిచారు. ఐసిడిఎస్ కార్యాలయానికి సమీపంలో గోదాముగా ఉపయోగిస్తున్న అంగన్వాడీ భవనంలో మూడు రోజుల క్రితం కొత్తగా సెంటర్లకు కేటాయించిన యూనిఫామ్ డ్రెస్‌లను భధ్రపరుస్తున్న క్రమంలో వృద్ధుడైన కార్యాలయ అటెండర్ అప్పటికే అందులో ఉన్న మెడిసిన్‌ను బయటపెట్టి మరిచిపోయాడని సిడిపిఓ నీలిమ 'ప్రభాతవార్త' కు తెలిపారు. ఈ విషయం తన ధృష్టికి రాగానే వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేసి మందులను అక్కడి నుండి తీయించినట్లు తెలిపారు. అటెండర్‌ను మందలించి అతని నుండి వివరణ తీసుకున్నట్లు తెలిపారు.



## మున్సిపల్ ఎన్నికలు విజయవంతం చేయాలి

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

అన్ని విభాగాల సమన్వయంతో మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యామ్‌ప్రసాద్ లాల్ తెలిపారు. బుధవారం పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ సెంటర్, కాల్, మీడియా సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై ఎలాంటి సమస్యలు ఉన్నా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803 ని సంప్రదించాలన్నారు. మీడియా సెంటర్‌లో నిత్యం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా వచ్చే వార్తలను గమనిస్తూ ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలు పాటించాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, పంపిణీ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి అనిల్ కుమార్, కాల్‌సెంటర్ నోడల్ అధికారి హనుమనాయక్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డిఈ ఉపేందర్, టిపిఓ సాయిరాం, అర్జర్వర్ నోడల్ అధికారి కృష్ణవేణి, ఎంసిఎంసి నోడల్ అధికారి రాజేంద్రప్రసాద్, ఎన్నికల విభాగం సిబ్బంది కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 8న కొడవటంచకు సీఎం రాక

**శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోనున్న రేవంత్ రెడ్డి**

**ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి**

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్**

**రేగొండ జనవరి 04 ప్రభాతవార్త :**

ఈనెల 8 ఆదివారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కొడవటంచలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకిర్త్ తో కలిసి కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎక్కడెక్కడ వాహనాలను పార్కింగ్ చేయాలో మ్యాపు ద్వారా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకిర్త్ అధికారులకు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ లను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.



లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వి వి ఐ పి గెస్ట్ హౌస్ లో అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 8న రానున్నారని తెలిపారు. అధికారులంతా రెండు రోజుల్లో ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రోడ్లను శుభ్రం చేయాలని, ఆరోజు తాగునీటి వసతిని కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ కు ఇబ్బంది కాకుండా చూడాలని తెలిపారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్, భూపాల్ పల్లి డి.ఎస్.పి సంపత్ రావు, ఆర్డీవో హరికృష్ణ, సిఐలు కరుణాకర్ రావు, మల్లేష్ యాదవ్, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, తాసిల్దార్ శ్వేతారావు, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, ఆలయ కార్య నిర్వహణ అధికారి మహేష్, ఎస్సై రాజేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైశ్య వరుడులకు వధువుల కరువు..!

**-వేలాది పెళ్లికాని ప్రసాదులు..**

**కన్యాశుల్కం దాకా పరిస్థితి...?**

**-కులాల అడ్డులేకుండా**

**ఇంటర్-కుల వివాహాలు**

**మెరుగుదల**

**-మండలంలో బాలికల రేషియో**


**తగ్గడంతో యువకుల సంక్షోభం**

**-లింగ నిర్ధారణ,**

**భ్రూణహత్యలే కారణమా...!?**

**చిట్యాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**





వ్యాపారాలు చేసి కోట్లు గడించిన వైశ్యులకు వధువులు కరువవుతున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం మినహా ఇతర వ్యాపారస్తులకు ఆడ పిల్లలను ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందనే వాదనలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. ఇందుకు కారణం ఆడపిల్లల రేషియో గణనీయంగా పడిపోవడంతో వేలాదిమంది యువకులు 45 ఏళ్లు దాటిన వివాహాలు కాకుండా పెళ్ళికాని ప్రసాదుల్లా మిగిలిపోతున్నారు. భవిష్యత్తుల్లో వివాహాలకు కులాలు అడ్డుకావని తేల్చి చెప్పే పరిస్థితులు గోచరిస్తున్నాయి. రానున్న కాలంలో కన్యాశుల్కం తప్పదనే ప్రమాద హెచ్చరికలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే వివిధ గ్రామాలలో ఆదర్శ వివాహాలు మెండుగా జరగడం నిదర్శనంగా మారింది. కొన్ని గ్రామాలలో పద్మశాలి కులస్తులకు, ఆరె, రావు(వెలమ)ల, కులస్తులకు, దర్జీ, వైశ్యులకు వధువులు కరువు కావడంతో ఇతర కులాలకు చెందిన వారిని సయోధ్య కుదుర్చుకొని వరకట్నాలు లేకుండా, కన్యాశుల్కం చెల్లించి వివాహాలు జరగడం పరిపాటిగా మారింది. కులముది ఏముంది గుణం కావాలి అని పెద్దలు చూపిన మార్గంగా వధూవరుల మధ్య సయోధ్య కుదుర్చుకుంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి మినహా, అదే కులానికి సంబంధించిన స్త్రీ పురుషులు దొరకకపోవడంతో ఇతర కులస్తులను ఆశ్రయించడం తప్పడం లేదు. నూరేళ్ల జీవితానికి భాగస్వామ్యం కరువు కావడంతో ఉన్న కాలాన్ని గడిపేందుకు పెళ్ళికాని ప్రసాదులు ఇతర కులస్తులను ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది. వెయ్యి మంది పురుషులకు, మండల వ్యాప్తంగా 940 మంది బాలికలు ఉండడంతో ఈ పరిస్థితులు గోచరిస్తున్నాయని ఆయా కుల సంఘాలు విచారణ వ్యక్తం చేస్తున్నారు. ఉన్న పుణ్యకాలం 50 ఏళ్లకు దాటితే ఇక చేసేది ఏమీ లేదనే వాదనలు బలంగా వ్యక్తమవుతున్నాయి. మనిషి ఆయువుకు వైవాహిక జీవితానికి భేరీజు చేసుకుని అటు యువకులు, వారి తల్లిదండ్రులు ఇలాంటి నిర్ణయాలకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వైశ్యులు ఇతర రాష్ట్రాలను ఆశ్రయించి, కులాలను వెతకకుండా సద్గుణాలు కలిగిన వారిని గుర్తించి వైవాహిక జీవితాలలోకి ఆహ్వానిస్తున్నారు. స్వల్పపాటి ఖర్చులతో వివాహాలు జరిపించుకుని దాంపత్య జీవితాలను గడుపుతున్నట్లు కుల సంఘాల పెద్దలు చెబుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఆసుపత్రిలో జరుగుతున్న లింగ నిర్ధారణ పరీక్షలే కారణమని ఆరోపణలు గుప్పిస్తున్నారు. డబ్బులు దండుకోవడమే వైద్య వృత్తి అన్న చందంగా వైద్యులు విచ్చలవిడిగా భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆర్ఎంపి వైద్యుడు నుండి మొదలుకొని, కార్పొరేట్ స్థాయిలో ఈ వ్యవహారం గుట్టుగా సాగుతుందని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించి లింగ నిర్ధారణ, భ్రూణహత్యలపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారం ఇలాగే కొనసాగితే, మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో కన్యాశుల్కం చెల్లించి వధువులను వైవాహిక జీవితాల్లోకి చేర్చుకుంటున్నట్లు అనేక ఆధారాలు కనిపిస్తున్నాయి. ఈ వ్యవహారం భవిష్యత్ తరాలకు పెద్ద ప్రమాదం కాకపోయినా, వేధింపులకు దారి తీసే ప్రమాదం ఉంటుందని పురోహితులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికార యంత్రాంగం లింగ నిర్ధారణ, భ్రూణహత్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని నివారించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సామాజిక న్యాయ దినోత్సవం

**వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త: 4 ఫిబ్రవరి**




రాష్ట్ర సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులతో సామాజిక న్యాయ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, ఫిబ్రవరి 4, 2025న రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించిందని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. దివ్యాంగులు, నిరుపేదలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, వృద్ధులకు న్యాయం, సేవా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. సామాజిక న్యాయం అనేది వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ నుంచే అలవాటుగా మారాలనే ఉద్దేశంతో ఈ రోజున పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి భంగం కలగకుండా ఉండేందుకే కమిషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చట్టాలు న్యాయం జరిపించేందుకు ఉన్నప్పటికీ, పిల్లలు చిన్ననాటి నుంచే పెద్దలను గౌరవించే విలువలు అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని, పెద్దల పట్ల సామాజిక భద్రత కలిగి ఉండేలా విద్యా సంస్థల నుంచే అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. తల్లిదండ్రులను నిరక్ష ్యం చేసే కేసులు ఇటీవలి కాలంలో పెరుగుతున్నాయని, ఇవి కేవలం చట్టాల ద్వారా మాత్రమే కాకుండా సమాజంలో మార్పు వచ్చినప్పుడే తగ్గుతాయని అన్నారు. అందుకే సామాజిక న్యాయంతో పాటు సామాజిక భద్రత కూడా అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డిఆర్ఓ విజయలక్ష్మి, డిబిసిడిఓ పుష్పలత, ఆర్డీవో సుమ, జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ లో చేరిన 14వ వార్డు అభ్యర్థి సుష్మ

పరకాల ఫిబ్రవరి 4 (ప్రభాత వార్త)

మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వం ఊపందుకున్న తరుణంలో పరకాలలో భారతీయ జనతా పార్టీకి ఊహించని షాక్ తగిలింది. పట్టణంలోని 14వ వార్డు నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉన్న బొల్లెల్ల సుష్మ కృపేందర్ ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరారు. బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, రాష్ట్ర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సమక్షంలో ఆమె గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఆమెను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ హయాంలో పరకాల పట్టణంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పారదర్శక పాలనకు ఆకర్షితురాలినై ఈ నిర్ణయం తీసుకున్నట్లు సుష్మ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. పరకాలలో బీఆర్ఎస్ బలం నానాటికీ పెరుగుతోందని, ఇతర పార్టీల నేతలు స్వచ్ఛందంగా పార్టీలోకి రావడం తమ పాలనపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు.



మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘనవిజయం సాధించడం ఖాయమని ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు యువజన విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టణ బిఆర్ఎస్ కన్వీనర్ గా కడారి జ్యోతి

పరకాల ఫిబ్రవరి 4 (ప్రభాత వార్త)



పరకాల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ మహిళ నాయకురాలు కడారి జ్యోతిని పరకాల పట్టణ బిఆర్ఎస్ మహిళ కన్వీనర్గా నియమిస్తున్నట్లు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు.పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, మహిళా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న కడారి జ్యోతి సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. పరకాల పట్టణంలో బిఆర్ఎస్ మహిళా విభాగాన్ని మరింత బలోపేతం చేసి, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మొక్కల పెంపకానికి సిద్ధం చేయండి.

అడిషనల్ కలెక్టర్ రవి

శాయంపేట, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త)

నర్సరీల్లో మట్టితో నింపిన బ్యాగులు సిద్ధం చేసి మొక్కలను పెంచాలని అడిషనల్ కలెక్టర్ రవి అన్నారు. బుధవారం మండలంలోని మైలారంలోని నర్సరీని పరిశీలించారు. మొక్కలకు క్రమం తప్పకుండా నీరందించాలని సూచించారు. గ్రామాల్లో ఉపాధి పనులను ప్రారంభించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో ఫణి చంద్ర, హౌసింగ్ ఏఈ తేజ తదితరులు పాల్గొన్నారు.



## కాకతీయ కాలం నాటి చిత్రాలను పరిరక్షించాలి

ధర్మసాగర్ ఫిబ్రవరి 4( ప్రభాతవార్త )



:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో ఉన్న పురాతనమైన ముఖ్యనాథ స్వామి ఆలయంలో ఉన్న కాకతీయుల కాలం నాటి ప్రాచీన చిత్రాలను ప్రభుత్వం పరిరక్షి ంచాలని ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో ఈమని శివనాగిరెడ్డి కోరారు. టార్చ్ సంస్థ కార్యదర్శి అరవింద్ ఆర్యతో కలిసి ఆయన బుధవారం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముప్పిరినాథ స్వామి ఆలయం క్రీ.శ. 1116-1157 మధ్యకాలంలో కాకతీయ రాజు ప్రోలరాజు2 భార్య ముప్పమాంబ నిర్మించారని కాకతీయుల కాలం నాటి శిల్పకళకు అద్భుతమైన నిదర్శనంగా ఆలయ గోడలపై పంచతంత్ర కథలు రామాయణ ఘట్టాలు తదితర దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని అన్నారు. దురదృష్టవశాత్తూ పరిరక్షణ చర్యల లోపం కారణంగా చిత్రాలు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందని తెలిపారు. టార్చ్ కార్యదర్శి అరవింద్ ఆర్య మాట్లాడుతూ ఎనిమిది శతాబ్దాల చరిత్ర కలిగిన ఆలయం ఇప్పటికీ రాష్ట్ర పురావస్తు శాఖ పరిరక్షణలోకి రాకపోవడం శోచనీయమని రాష్ట్ర పురావస్తు శాఖ స్పందించి ఆలయాన్ని అరుదైన కాకతీయుల కాలం నాటి చిత్రాలను కాలగర్భంలో కలిసిపోకుండా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్ వ్యవస్థాపక చైర్మన్ శివసాని ప్రవీణ్ రవీంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు.

# వార్డుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

అధికార పార్టీని ఆదరించండి.. అభివృద్ధిని చేసి చూపిస్తాం

మెట్ పల్లి ప్రచారంలో ఎమ్మెల్సీ బల్మూరు వెంకటి



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్ పల్లి పట్టణంలోని 8,10,20,3,17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇట్టి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరు వెంకటి మాట్లాడుతూ మీ వార్డులు అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను కూడా అందజేయడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వారి కార్యకర్తలకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించారని అదికూడా నామమాత్రంగానే జరిగిందన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం





ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు, 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైలారపు లింబాద్రి,7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మన్నెఖాన్,ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ వెంకట్ ను కలిసిన మైనార్టీ నాయకులు మెట్ పల్లి పట్టణానికి చెందిన మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి సోహెల్, ఎండి తలహా, షేక్ మహమ్మద్ లు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన ఎమ్మెల్సీ బల్మురి వెంకట్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## నూతన సెల్ పాయింట్ అధ్యక్షులుగా రాకేష్

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :



నూతన సెల్ పాయింట్ కార్యవర్గాన్ని సమావేశం నిర్వహించి యూనియన్ సభ్యులు బుధవారం అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షులుగా 5వ సారి ఏకగ్రీవంగా బాల్క రాకేష్ ని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో అధ్యక్ష పదవిని కట్టబెట్టినందుకు బాధ్యత యుతంగా యూనియన్ సభ్యులకు సేవలు అందిస్తూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంఘం సంక్షేమం కోసం ముందుకు సాగుతామని తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా సంకు ఆనంద్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ వసీం, కటకం జగదీష్. కార్యదర్శిగా గంగాధర్, సహాయ కార్యదర్శి అజీమ్, క్యాషియర్ గా కోటగిరి సంతోష్, అనంతరం యూనియన్ సభ్యులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు వీరితోపాటు ఇతర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మెట్ పల్లిలో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం ప్రత్యేక ప్రదర్శన

**మెట్ పల్లి టౌన్ ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లాలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ హాజరై జరిగిన ఖీబీజేపీ విజయ సంకల్ప సమ్మేళనఖీ కార్యక్రమ ప్రత్యేక ప్రదర్శనను బుధవారం మెట్ పల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని మఠంవాడలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ఉపన్యాసం అందించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని అన్ని వార్డుల నుండి సుమారు 500 మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని ఉపన్యాసాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ అమ్దాపూర్ రాజేష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర లక్ష్మీ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకేట విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్-సీడ్స్-పెస్టిసైడ్స్ రాష్ట్ర అధ్యక్షుడు నాగూర్ల వెంకన్నకు ఘన సన్మానం,

**ఆత్మకూర్ ప్రభాత వార్త ఫిబ్రవరి 4**

తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగూర్ల వెంకన్నను ఆత్మకూర్ మండల ఫర్టిలైజర్స్-సీడ్స్-పెస్టిసైడ్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల అసోసియేషన్ అధ్యక్షుడు నర్మేటి రవితేజ, కోశాధికారి వెల్ద రాజు, మాజీ మండల అధ్యక్షుడు అర్షం కుమారస్వామి, సభ్యులు రేవూరి దేవేందర్ రెడ్డి, ముద్దం మల్లికార్జున్, పోతరాజు రాము, కౌడగాని ప్రసాద్, కంచె రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్ష పదవిని అప్పగించినందుకు సంఘ సభ్యులందరికీ



కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పెస్టిసైడ్స్ అందేలా చర్యలు తీసుకుంటామని, వ్యాపారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. సంఘాన్ని మరింత బలోపేతం చేసి, రాష్ట్రవ్యాప్తంగా రైతులు-వ్యాపారుల ప్రయోజనాల కోసం ఐక్యంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్రగాయలు

**కాజిపేట్ ఫిబ్రవరి04(ప్రభాతవార్త)**

కాజీపేట మండలం బట్టుపల్లిలో బుధవారం ఘటన చోటు చేసుకుంది. భట్టుపల్లి కి చెందిన పూజారి.రవి తాటి గీత వృత్తి నిర్వహిస్తు జీవనాన్ని సాగిస్తూ తన కుటుంబాన్ని పోషిస్తున్న గీత కార్మికుడు బుధవారం ఉదయం తాటిచెట్టు ఎక్కి కల్లు గిస్తుండగా ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి జారిపడి గాయాల పాలయ్యాడు. అమ్మవారిపేటలో ఉన్న తాటిచెట్టు ఎక్కి కల్లు గిస్తున్న సమయంలో కాలుజారి కిందపటంతో బాధితుడు రవి కు రెండు కాళ్ళు రెండు చోట్ల విరిగి కాలు ఎముకలు బయటికి వచ్చి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే గాయపడిన గిత కార్మికుడి ని హన్మకొండ లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన పూజారి.రవి రెండు కాళ్ళు పూర్తిగా విరగడంతో అతడి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది, ఎదుర్కొంటుంది. గాయపడిన రవిని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, అనంతుల.రమేష్ గౌడ్ పరామర్శించారు. వారు మాట్లాడుతూ గీత కార్మికులకు భద్రతా పరికరాలు



అందించడం, నిరంతరం సురక్షి త చర్యలు తీసుకోవడం ద్వారా ఇటువంటి ప్రమాదాలను తగ్గించవచ్చు. అని అన్నారు. రవి గౌడ్ కు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలని అతడి కుటుంబానికి అండగా నిలవాలని మోకుదెబ్బ.రమేష్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం అధ్యక్షులు, పూజారి.రఘు గౌడ్, కుటుంబ సభ్యులు విలాసాగరం.రాజు గౌడ్, పూజారి.నిఖిల్ గౌడ్, అఖిల్ గౌడ్, భార్య కోమల తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఉప్పనపల్లి నాగేశ్వరరావు సంతాప సభ




**కాజిపేట్ ఫిబ్రవరి04(ప్రభాత వార్త)**

కామ్రేడ్ ఉప్పనపల్లి నాగేశ్వరరావు ఆశయ సాధన కోసంకమ్యూనిస్టులు కృషిచేయాలి, సంతాప సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ ఉప్పెనపల్లి, నాగేశ్వరరావు సంతాప సభ, పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట పారడైజ్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు, ఈ సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ వి నాగేశ్వరరావు విద్యార్థి దశలోనే ప్రశ్నించే తత్వం అలవర్చుకొని విద్యారంగా సమస్యలపై అనేక పోరాటాలు, నిర్వహించారని, విద్యార్థి నాయకుడిగా ఎదుగుతున్న క్రమంలో ఈ సమాజంలోని అన్యాయాలను ఎదిరించడానికి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకుని కష్టజీవుల కష్టాన్ని, శ్రమజీవుల, శ్రమను, దోచుకుంటున్న భూస్వాముల అన్యాయాన్ని ఎదిరించి తన ప్రాంతంలోని అన్ని గ్రామాలలో కూలి సంఘాలను స్థాపించి, కూలిరేట్ల పెంపుకై, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయాలని, ఈ సమాజంలోని స్త్రీ పురుష సమానత్వం సాధించాలని, సామాజిక అనిచివేత, ఆర్థిక దోపిడీ లేని సమ సమాజాన్ని స్థాపించాలని ఉద్దేశంతో అనేక పోరాటాలు నిర్వహించారని, కళాకారుడిగా తన పాటలు, నాటికల ద్వారా పోరాట రూపాలను ప్రజలకువివరించారని, అత్యంత క్రమశిక్షణ గల నాయకుడిగా పార్టీ సిద్ధాంతానికి పూర్తిగా కట్టుబడి పార్టీ అవసరాల రీత్యా ఏ బాధ్యత అప్పగించిన సమర్థవంతంగా నిర్వహించేవారు అని, మొదట గొర్రెలు మేకలు తెంపగుదారుల సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా, పార్టీ పత్రిక ప్రజాశక్తి జిల్లా సర్కులేషన్ ఇన్చార్జిగా, పార్టీ ఖాజీపేట మండల కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యునిగా అనేక బాధ్యతలు నిర్వర్తించారని, అందరితో స్నేహంగా ఉంటూ, అందరినీ కలుపుకొని సమన్వయంతో అనేక ఉమ్మడి కార్యక్రమాలను విజయవంతంగా, నిర్వర్తించారని, వరంగల్ నగరంలో భూ పోరాటాలు నిర్వహిస్తున్నప్పుడు న్యూ శాయంపేట, సూర్జిత్ నగర్, పెద్దమ్మ గడ్డ, మహాత్మ జ్యోతిరావు పూలే నగర్ వంటి కాలనీలు ఏర్పడడంలో ప్రజలను సమీకరించి ముందుండి ధైర్యంగా పోరాడారని, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తాను నమ్మిన సిద్ధాంతం కోసం కుటుంబ అవసరాలను కూడా పక్కనపెట్టి పార్టీ ముఖ్యమని భావించిన ప్రజా నాయకుడని, ఈ సమాజంలో ఉన్నటువంటి అన్ని రకాల అంతరాలకు ప్రభుత్వ విధానాలే కారణమని, ఈ ప్రభుత్వంపై పోరాటాలు చేసి రాజ్యాధికారం సాధించాలంటే అది కేవలం కమ్యూనిస్టు పార్టీ సిపిఎం కే సాధ్యమని భావించిన నాగేశ్వరరావు సిపిఎం పార్టీ నాయకుడిగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించారని, నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కమ్యూనిస్టులు, సిపిఎం పార్టీ పోరాటాలు నిర్వహించి ఆర్థిక, సామాజిక అంతరాలు లేనటువంటి సమసమాజాన్ని స్థాపించాలని అప్పుడు మాత్రమేనాగేశ్వరరావుకి మనం అర్పించే నిజమైన నివాళి అనిపిలుపునిచ్చారు, నాగేశ్వరరావు ఆశయ సాధన కోసం నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగయ్య, పోతినేని సుదర్శన్ రావు, నున్న నాగేశ్వరరావు, మాజీ రాష్ట్ర కార్యదర్శి వస్గభ్యులుజి.రాములు, సీనియర్ నాయకులు, ఎస్.వాసుదేవరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వి రమణ, స్కైలాబ్ బాబు, ఉడుత రవీందర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చుక్కయ్య, రాగుల రమేష్, బొట్ల చక్రపాణి, జిల్లా కమిటీ సభ్యులు టి. ఉప్పలయ్య, గొడుగు వెంకట్, ముంద సంపత్, జి. రాములు ఎల్ .దీప, కాడబోయిన లింగయ్య, దొగ్గల తిరుపతి, కాజీపేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, మండల కమిటీ సభ్యులు కారు ఉపేందర్, జంపాల రమేష్, సంటి రవి, మాజీ ఎంపీపీ వర్రె.ఎల్లయ్య, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ దాడబోయిన శ్రీకాంత్ యాదవ్, మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్, నాయకులు యాదవ రెడ్డి, శరీర, అవయవ దాన సదాశయ ట్రస్ట్ రాష్ట్రచైర్మన్ శంకర్రావు, జిల్లా చైర్మన్ దళపతి, నాగేశ్వరరావు సతీమణి లక్షి ్మ, కుమారుడు వినయ్, కోడలు కూతురు, అల్లుడు ఇతర కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కేంద్రం రైతులకు చట్టబద్ధ హక్కు కల్పించడంలో విఫలం.

గ్రామ స్వరాజ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల రామచంద్రరావు.

**శాయంపేట, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త**



)కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఎంఎస్పి విషయంలో రైతులకు చట్టబద్ధ హక్కు కల్పించడంలో విఫలమైందని గ్రామ స్వరాజ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల రామచంద్రరావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని గోవిందాపూర్ గ్రామ రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పసుపు బోర్డు ఏర్పాటు నిధుల కేటాయింపులు లేకపోవడం, వ్యవసాయ పరిశోధనలు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పతాకాల ఏకీకరణ పేరుతో తెలంగాణకు వచ్చే నిధుల్లో కోత విధించడంపై తెలంగాణ రైతులకు అన్యాయం చేసిందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, మహేందర్ గ్రామ రైతులు ఉన్నారు.

## క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

మేధా హై స్కూల్ ప్రిన్సిపల్ డైరెక్టర్, వి.మధుకర్ రెడ్డి




**కాజిపేట్ ఫిబ్రవరి04(ప్రభాత వార్త)**

కాజిపేట్ మండల రెహమత్ నగర్ మేధా కాన్సెప్ట్ హై స్కూల్ విద్యార్థులు స్కూల్ నుండి కాజిపేట్ చౌరస్తా మీదుగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ర్యాలీ కార్యక్రమాన్ని, నిర్వహించారు. వ్యాధి ముందస్తు గుర్తింపు, నివారణ, చికిత్సపై అవగాహన కల్పించారు. ఇవి జీవనశైలి మార్పులు, క్యాన్సర్ భయాన్ని తొలగించడం, స్క్రీనింగ్ పరీక్షల ప్రాముఖ్యతను వివరిస్తూ, గర్భాశయ, ప్రోస్టేట్, రొమ్ము, ఊపిరితిత్తుల క్యాన్సర్లు, రక్త క్యాన్సర్లు. సకాలంలో చికిత్సతో క్యాన్సర్‌ను జయించవచ్చని ఈ కార్యక్రమ ద్వారా వివరించారు. మేధా హై స్కూల్ ప్రిన్సిపల్ డైరెక్టర్, వి.మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారం, యోగా, పొగాకు/మద్యపాన నివారణపై దృష్టి పెట్టాలని వ్యాయామం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలను మరింత అప్రమత్తం చేసి, కళంకం భయాన్ని తొలగించాలని క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి.

**శాయంపేట, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త)**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను జాబ్ కార్డు ఉన్న వారు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని బహుజన సంక్షేమ సంఘం శాయంపేట మండల అధ్యక్షులు మారపల్లి సుధాక ర్(డ ాన్)అన్నారు. ఫిబ్రవరి మాసంలో మొదలై మే నెల చివరి వరకు గ్రామాల్లో పనులు నిర్వహిస్తారు, దీనిని జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగి ంచుకోవాలని కోరారు.